ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం Telephone: 1343

చందారేట్లు

	ఏజంట్ల ద్వారా	పోస్టులో
	రు. పై.	రు. పై.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.90
ఒక మాసానికి	2.40	2.65

మన్యుశ్రీలకు తెలియజే.

ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
అనిటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసియివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

Public Library ★★ Information and Publications, Hyd. A.P.
120461

సంపుటి 4 :: సంచిక 227 | విజయవాడ, ఫిబ్రవరి 19, 1964 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

ప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక సమస్య

శ్రీ కామరాజ్‌తో చర్చల నిమిత్తం బుధవారం నాడు ముఖ్యమంత్రి మద్రాసు పయనం

పార్టీ నాయకత్వానికి శ్రీ సంజీవరెడ్డి రాజీనామా చేయనవసరం లేదని కొందరి అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ కొత్తనాయకుని ఎన్నిక విషయమై కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌తో చర్చలు జరిపే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు ఉదయం మద్రాసు వెళ్ళగలరని తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి రేపు సాయంత్రం తిరిగి రాజధానికి చేరుతుంటారు.

కర్నూలు బస్సు రవాణా జాతీయకరణ కేసులో సుప్రీంకోర్టు చేసిన విమర్శల దృష్ట్యా ముఖ్యమంత్రి పదవినుంచి తప్పుకొనడానికి శ్రీ సంజీవరెడ్డి నిశ్చయించుకున్న విషయం పాఠకులకు విదితమే.

అయితే, వచ్చే ఆదివారంనాడు జరగనున్న కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో కొత్త నాయకుని ఎన్నుకొనడమా, లేక శ్రీ సంజీవరెడ్డిని పార్టీ నాయకుడుగా వుండవలెనని తిరిగికోరడమా అన్నఅంశంపై ఇక్కడ భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

శ్రీ సంజీవరెడ్డిని పార్టీనాయకునిగా తిరిగి ఎన్నుకుని, ముఖ్యమంత్రి పదవికి ఒకవ్యక్తిని నామినేట్ చేసే అధికారం ఆయనకు అప్పగించవలెనని కాంగ్రెసు వాదులలో ఒక వర్గం వారు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ సంజీవరెడ్డి పార్టీ నాయకత్వానికి రాజీనామా చేయవలసిన అవసరం లేదని మరొక వర్గంవారు భావిస్తున్నారు. సుప్రీంకోర్టు చేసిన విమర్శలు ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవరెడ్డి ప్రవర్తనకు మాత్రమే సంబంధించినవని, కావున ఆయన పార్టీ నాయకత్వానికి కూడా రాజీనామా చేయవలసిన అవసరం లేదని వారి వాదం.

శ్రీ సంజీవరెడ్డి పార్టీ నాయకత్వాన్ని కూడా త్యజించాలని, లేని పక్షంలో ఒక కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పడానికి అది దారితీయగలదని కొందరు సభ్యులు భావిస్తున్నారు.

పార్టీ నాయకుని ఎన్నిక సమస్యపై భిన్నాభిప్రాయాలను వ్యక్తపరుస్తున్న దృష్ట్యా, ఈ విషయంలో కాంగ్రెసు అధ్యక్షుని సలహాను ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కోరనున్నట్టు తెలుస్తున్నది.

కొత్త మంత్రివర్గ నిర్మాణం గురించికూడా ఆయన కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలు జరపగలరని భావిస్తున్నారు.

ప్రస్తుత సూచనలనుబట్టి అర్థికమంత్రి శ్రీకాసుబ్రహ్మణ్యంరెడ్డి ముఖ్యమంత్రిగాఎన్నిక కాగలరని, ఇప్పటి మంత్రులందరు కొత్త మంత్రివర్గంలో సభ్యులుగా వుండగలరని భావిస్తున్నారు.

కొత్తమంత్రి వర్గంలో అదనంగా ఒకరి, లేదా ఇద్దరికి స్థానమివ్వ వచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

లోకంతీరు

"వాళ్లు ఇప్పుడు కాఫీ ఎలాగున్నా తాగేస్తారు. కామెంట్రీ వినడానికి వచ్చారు. బాగా నీళ్లకలుపు!"

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు స్వర్గీయ మగసాసే సతీమణి శ్రీమతి లజ్ మగసాసే ఈ నెల 14 వ తేదీన రాజఘాట్‌ను సందర్శించి గాంధీజీ సమాధిపై పుష్పగుచ్ఛాన్ని వుంచినప్పటి ఫొటో

కేరళ మంత్రివర్గ సంక్షోభం:

కాంగ్రెసు అధ్యక్షునితో చర్చలకై మద్రాసుకు శ్రీ పి.టి. చాకో పయనం

మద్రాసు, ఫిబ్రవరి 18—

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్‌తో చర్చలు జరిపే నిమిత్తం కేరళ రెవిన్యూ, న్యాయశాఖల మంత్రి శ్రీ పి. టి. చాకో రేపు ఇక్కడికి వస్తున్నారు.

ఈ విషయాన్ని నేటి ఉదయం ఇక్కడ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ తెలియజేశారు.

నేటి ఉదయం శ్రీ చాకో టెలిఫోన్ ద్వారా తనతో మాట్లాడారని శ్రీ కామరాజ్ చెప్పారు.

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. పి. మాధవన్ నాయర్ కూడా టెలిఫోన్ ద్వారా తనతో సంప్రతింపులు జరిపినట్టు శ్రీ కామరాజ్ తెలిపారు.

కేరళ మంత్రివర్గం నుంచి రాజీనామా చేయడానికి తాను కాంగ్రెసు అధ్యక్షుని అనుమతి కోరినట్టు శ్రీ చాకో నిన్న జరిగిన కేరళ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశంలో చెప్పినట్టు తిరువేంద్రం నుంచి చేరిన వార్తలు తెల్పుతున్నవి.

శ్రీ చాకోతోగాని, శ్రీ నాయర్‌తో గాని తాను జరిపిన చర్చల స్వభావాన్ని గురించి శ్రీ కామరాజ్ తెలియ జేయలేదు.

శ్రీ చాకోతో తాను విశ్వాసాన్ని కోల్పోయినందున ఆయనను మంత్రి వర్గం నుంచి తొలగించడానికి నిశ్చయించుకున్నట్టు శ్రీ శంకర్ పునరుద్ఘాటించడంతో కేరళ లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ సమావేశంలో జరిగిన చర్చల వివరాలను శ్రీ కామరాజ్‌కు శ్రీ మాధవన్‌నాయర్ తెలియజేశారట.

కేరళ మంత్రివర్గ సంక్షోభంలో కలిగిన కొత్త పరిణామాల దృష్ట్యా తిరిగి తిరువేంద్రం వెళ్ళే ఉద్దేశం కలదా అని ప్రశ్నించగా ప్రస్తుతం అట్టి ప్రతిపాదన ఏమీ లేదని శ్రీ కామరాజ్ తెలిపారు.

శ్రీ శంకర్ ప్రకటన

కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఆర్. శంకర్ నిన్న రాత్రి ఇక్కడ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ పి. టి. చాకోలో తాను విశ్వాసాన్ని కోల్పోయినందున మంత్రివర్గం నుంచి ఆయన వైదొలగాలన్న నిర్ణయాన్ని తాను మార్చుకొన జాలనని చెప్పినట్టు తెలుస్తున్నది.

మంత్రివర్గంనుంచి రాజీనామా చేయడానికి శ్రీ చాకో తన సంసిద్ధతను పునరుద్ఘాటించినట్టు తెలుస్తున్నది.

శ్రీ శంకర్, శ్రీ చాకోల ప్రకటనలపై పార్టీ సమావేశంలో చర్చ జరగలేదట.

దాదాపు మూడుగంటల పాటు జరిగిన పార్టీ సమావేశానికి కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మాధవన్ నాయర్ కూడా హాజరైనాడు.

శ్రీ శంకర్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ, తన సహచరుని కృషిని బలపరచడానికి తాను సర్వదా ప్రయత్నించానని, కాని, ఫిబ్రవరి 13 వ తేదీన విమానాశ్రయంలో చేసిన ప్రకటనలో తనపై శ్రీ చాకో కొన్ని ఆరోపణలు చేయడం అత్యంత దురదృష్టకరమని, కావున శ్రీ చాకోలో తాను విశ్వాసాన్ని కోల్పోయానని, ఆయనతో కలిసి పనిచేయడం సాధ్యం కాజాలదనీ చెప్పినట్టు పార్టీ వర్గాలు తెలియజేశాయి.

శ్రీ చాకో ప్రసంగిస్తూ, ఢిల్లీలో తాను సేరించిన సహచారం ఆధారంగా తాను విమానాశ్రయంలో ప్రకటన చేశానని, అవసరమైతే దాన్ని సరిదిద్దుకొనడానికి తాను సంసిద్ధుడేనని, తనలో విశ్వాసం కోల్పోయినట్లు ముఖ్యమంత్రి ప్రకటించిన కారణంగా తాను మంత్రి పదవి నుంచి రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నానని శ్రీ చాకో ప్రకటించినట్టుకూడా ఈ వర్గాలు వెల్లడించాయి.

అంతకుముందు నిన్న జరిగిన మంత్రివర్గ సమావేశానికి శ్రీ చాకో హాజరుకాలేదు. ఆయన అన్నారు.

శ్రీ చాకో నుంచి హోం పోర్టుఫోలియోను ముఖ్యమంత్రికి బదిలీచేశారు.

మంత్రివర్గంనుంచి వైదొలగాలని శ్రీ చాకోను కోరడానికి దారితీసిన పరిస్థితుల గురించి శ్రీ శంకర్ తన సహచరులకు వివరించారు.

కాశ్మీర్ పట్ల బ్రిటన్ వైఖరి

రాజ్యసభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘంలో పాకిస్తాన్ కు అనుకూలంగా బ్రిటన్ అవలంబించిన వైఖరి పట్ల నిన్న రాజ్యసభలో పలువురు సభ్యులు తమ ఆందోళనను వెలిబుచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ.డి. మణి భద్రతాసంఘంలో బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ప్రసంగాన్ని విమర్శిస్తూ బ్రిటన్ అవలంబిస్తున్న ఈ వైఖరి దృష్ట్యా కామన్వెల్తునుంచి వైదొలగే విషయాన్ని ఇండియా పరిశీలించా లన్నాడు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ జి. ఎస్. పఠక్, శ్రీ పి.ఎన్. సప్రూలు, స్వతంత్రపార్టీసభ్యుడు శ్రీ ఆనంద్ చంద్‌లు కూడా బ్రిటిన్ వైఖరిపట్ల విచారాన్ని వ్యక్తంచేశారు.

ఇండియాలో కాశ్మీర్ విలీనం తిరుగులేనిదని శ్రీ ఆనంద్‌చంద్ అన్నాడు.

కాశ్మీర్ ప్రభుత్వాన్ని మరింత విస్తృత ప్రాతిపదికపై పునర్నిర్మించి పరిపాలనాస్థానాలని పెంచాలని శ్రీ సప్రూ, శ్రీ పి. రామమూర్తి కోరారు.

ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టలేక పోయినదని, పన్నుల ఎగవేతను అరికట్టలేకపోయినదని కూడా శ్రీ రామమూర్తి విమర్శించారు.

రాజ్యసభకు ప్రధాని నెహ్రూ హాజరు

సభ్యుల హర్షధ్వానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభకు వచ్చినప్పుడు సభ్యులు సంతోషంతో పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

ఇటీవలి అస్వస్థత తర్వాత శ్రీ నెహ్రూ రాజ్యసభకు హాజరు కావడం ఇదే రెండోసారి.

ప్రశ్నోత్తరాల అనంతరం కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ, ప్రధాని నెహ్రూ ఆరోగ్యం కుదుటపడినందుకు, ఆయన సభకు హాజరైనందుకు సభ వారి తరఫున సంతోషాన్ని వ్యక్తం చేశారు.

ప్రధాని నెహ్రూ మరింత త్వరితంగా పూర్తిగా కోలుకొనాలని కోరుతూ, ఆయనకు తమ శుభాకాంక్షల సందేశాన్నిస్తానని, సభ వారు తనలో ఏకీభవిస్తున్నట్టు తలుస్తానని, శ్రీ గుప్తా అన్నప్పుడు సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

మంత్రి రాజీనామా

భోపాల్, ఫిబ్రవరి 18 —మధ్యప్రదేశ్ కార్మిక మంత్రి శ్రీ వి. వి. ద్రావిడ్ తన పదవికి రాజీనామా చేశారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, మధ్యప్రదేశ్ శాఖ వ్యవహారాలను నిర్వహించే దాన్యతను తనకు అప్పగించినందున శ్రీ ద్రావిడ్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.

అలీన రాజ్యాల ద్వితీయ మహాసభ:

మార్చి 25 వ తేదీన కొలంబోలో రాయబారుల సమావేశం ఏర్పాటు

కయిరో, ఫిబ్రవరి 18—

అలీన రాజ్యాల ద్వితీయ మహాసభ నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లను గురించి చర్చించే నిమిత్తం మార్చి 25 వ తేదీన కొలంబోలో రాయబారుల స్థాయిలో ప్రాథమిక సమావేశం జరగగలదని, బెల్‌గ్రేడ్ సభలో పాల్గొన్న 26 దేశాలు దానికి హాజరు కాగలవని నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

అలీన దేశాల మొదటి మహాసభలో పాల్గొన్న 26 దేశాలు పంపిన ఆహ్వానాలపై అరబ్ రిపబ్లిక్, సింహళం, యుగోస్లావియాలు సంతకాలు చేశాయి.

రాయబారుల స్థాయిలో ప్రాథమిక సమావేశాన్ని ఈ నెల మూడవవారంలో కయిరోలో జరపాలని మొదట నిర్ణయించారు. అయితే ఆఖరి క్షణంలో సింహళం అభ్యర్థనపై సమావేశ స్థలాన్ని కొలంబోకు మార్చారు.

సింహళం విదేశ వ్యవహారాల శాఖ డైరెక్టర్-జనరల్ శ్రీ గ్రేవిల్ పియరీస్ గత వారంలో కయిరో, బెల్‌గ్రేడ్‌లను సందర్శించి ఉభయ దేశాల అధికారులతో జరిపిన చర్చల ఫలితంగా ఈ మార్పు సంభవించింది.

శ్రీ పియరీస్ రంగూన్ వెళ్ళినట్టు కూడా తెలుస్తున్నది.

రాయబారి స్థాయి సమావేశం గురించి ప్రకటన జరిగినందువల్ల ఆఫ్రో - ఆసియన్ మహాసభను ఏర్పాటు చేయాలన్న చౌఎన్-లై వాదానికి వ్యతిరేకంగా దృఢవైఖరిని అవలంబించడానికి సింహళానికి, నీలుకలుగగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

కొలంబో సమావేశంలో అలీన రాజ్యాల మహాసభను ఎప్పుడు, ఎక్కడ జరపాలన్న విషయాన్ని, మహాసభ ఏజెండాను నిర్ణయిస్తారు.

బ్యాంకింగ్ వ్యవస్థ

క్రమబద్ధం చేయడానికి త్వరలో తగు చర్యలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

బ్యాంకింగ్ వ్యవస్థను క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసికొంటున్నదని, అయితే ఇప్పట్లో వాటిని జాతీయం చేయడం వాంఛనీయం కాదని ప్రభుత్వం అభిప్రాయపడినదని కేంద్రమంత్రి శ్రీలాల్ బహదూర్ శాస్త్రి నేడు రాజ్యసభలో చెప్పారు.

బ్యాంకుల డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్ అధికారుల నియామకాన్ని క్రమబద్ధం చేయడానికి, త్వరపుపో వుండడానికి ఆర్థిక మంత్రిత్వశాఖ చర్యలు తీసికొన్నట్టు శ్రీ శాస్త్రి వివరించారు.

అంతకుముందు శ్రీ భూపేష్‌గుప్తా ఒక ప్రశ్న వేస్తూ, ఇండియాలో బ్యాంకులను జాతీయం చేయాలన్న ప్రతిపాదన పట్ల అమెరికా వైముఖ్యాన్ని గురించి అక్కడి భారత రాయబారి ఏవైనా వర్తమానం పంపారా అని ప్రశ్నించారు.

ఈ ప్రశ్నకు శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ, అమెరికాలోని మన రాయబారి అలాంటి వర్తమానమేదీ పంపలేదన్నారు.

కలకత్తా మీదుగా చౌఎన్-లై కరాచీ పయనం

కలకత్తా, ఫిబ్రవరి 18—చైనా ప్రధాని చౌ ఎన్-లై, ఆయన బృందం రెండు విమానాలలో నేటి ఉదయం కలకత్తా మీదుగా రంగూన్ నుంచి కరాచీ వెళారు.

రాష్ట్రంలో ప్రత్యేక ఆనర్స్ కోర్సులు

విశ్వవిద్యాలయాల సంయుక్త సంఘం సిఫారసు

తిరుపతి, ఫిబ్రవరి 18— విద్యార్థులలో అర్హులైన వారికి ప్రత్యేక ఆనర్సుకోర్సు, మిగిలినవారికి సాధారణమైన కోర్సు ప్రవేశపెట్టాలని రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాలు నియమించిన సంయుక్త సంఘం సిఫారసు చేసినట్టు శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ గోవిందరాజులునాయుడు నిన్న ఇక్కడ వెల్లడించారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల వార్షికోత్సవ సందర్భంలో జరిగిన ఒక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన పైవిధంగా చెప్పారు.

విశ్వవిద్యాలయాల సంఘం చేసిన సిఫారసుల వివరాలను మూడు యూనివర్శిటీలు విడివిడిగా పరిశీలిస్తున్నట్టు కూడా ఆయన వెల్లడించారు.

శ్రీ వెంకటేశ్వర కళాశాల కొత్త భవనాలకు తరలించబడినప్పుడు, విశ్వవిద్యాలయ కళాశాల నిర్వహిస్తున్న సైన్స్ డిగ్రీ తరగతులను, ఆర్ట్సు కళాశాల నిర్వహించగలదని విశ్వవిద్యాలయ కళాశాల పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను, రీసెర్చి కోర్సులను నిర్వహించగలవని శ్రీ గోవిందరాజులు నాయుడు వివరించారు.

బోనస్ కమిషన్ నివేదిక ప్రతులు

రాష్ట్రాల అభిప్రాయ సేకరణపై పంపినట్టు రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ ఫిబ్రవరి 18—బోనస్ కమిషన్ నివేదిక ప్రతులు వివిధ రాష్ట్రాలకు పంపిణీ చేయడం జరిగిందనీ, వారి అభిప్రాయాలు వచ్చిన తరువాత ధానిపై నిర్ణయం తీసుకొనబడుతుందని కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ ఆర్. కె. హుసేనీ నేడు రాజ్య సభలో వెలడించారు.

భారత వైమానిక దళం విమానం గల్లంతు

అందులో సీనియర్ ఉద్యోగులు కలరని లోకసభలో రక్షణమంత్రి శ్రీ చావన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

శ్రీనగర్ నుంచి ఉదయ్‌పూర్ వస్తున్న భారత వైమానిక దళానికి చెందిన విమానం నిన్నటి నుంచి అదృశ్యమైనది. ఈ విమానంలో డివిజనల్ కమాండర్ మేజర్ జనరల్ గారెవాల్‌తో సహా 12 మంది సైనికోద్యోగులు వున్నారు.

ఈ విమానం నిన్న సాయంత్ర 4.00 గంటల నుంచి తప్పిపోయింది. రక్షణ శాఖ ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చావన్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు బదులు చెబుతూ తప్పిపోయిన విమానంకోసం గాలింపు కొనసాగుతున్నదని అన్నారు. ఈ లోపుగా ఆ ఉద్యోగుల బంధు మిత్రులకు ఈ విషయం తెలియజేయడం జరిగిందని వెల్లడించారు.

అది ఇల్యూషన్ - 15 విమానమని, అందులో వైమానిక సిబ్బంది నలుగురు, తొమ్మిది మంది సైనికోద్యోగులు కలరని కూడా మంత్రి వివరించారు.

ఈ ఉద్యోగులలో మేజర్ - జనరల్ ఆర్. ఎస్. గారేవాల్, బ్రిగేడియర్, జె, ఎం. దాస్ ప్రభృతులు వున్నారు.

ఈ విమానంలో 13 మంది సైనికోద్యోగులు వున్నారు. ఈ ప్రమాదంపై లోకసభలో రక్షణ మంత్రి శ్రీ వై. బి. చావన్, రాజ్యసభలో ఉపమంత్రి శ్రీ డి. ఆర్. చావన్‌లు ఈ క్రింది ప్రకటన చేశారు:

"శ్రీనగర్‌లో 17 వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు బయలుదేరిన ఈ విమానంలో విమాన కేంద్రానికి 3.32 నిమిషాల వరకు సంబంధాలు వున్నవి. ఆ తర్వాత ఈ సంబంధాలు తెగిపోయినవి. అయితే 4.11 నిమిషాలకు పఠాన్ కోట వైమానిక స్థావరంలో ఆ విమానం జమ్ము విమాన కేంద్రానికి పంపిన ఒక సందేశం వినవచ్చింది. ఆ విమానం జాడ ఇంకా తెలియలేదు. ఇవాళ ఉదయం వాతావరణం సరిలేనందువల్ల పది గంటల వరకు దాని కోసం గాలించడం సాధ్యపడలేదు. వాతావరణ పరిస్థితులు అనుకూలించిన తర్వాత దాని కోసం గాలింపు ప్రారంభమైనది."

ఆ విమానంలో ఈ క్రింది పేర్కొన్న ఉద్యోగులు కలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

"సిబ్బంది: కె. జి. కానిట్‌కర్, పైలట్ ఆఫీసర్ ఎ. సి. లిగ్, హెచ్. ఎం. కనుంగో, శర్మ. సైనికోద్యోగులు: మేజర్ జనరల్ ఆర్. ఎస్. గారెవాల్, బ్రిగేడియర్ జె. ఎం. దాస్, మేజర్ నిరంజన్ సింగ్, సెకండ్ లెఫ్టినెంట్ వి. కె. శర్మ, కెప్టెన్ జి.బి. గారిబోరా దస్తిదియు. జె. సవాలె జైలోక్‌సింగ్, జోగిందర్ సింగ్ పాల్మార్, గుర్బచేన్‌సింగ్.

ఈ దుస్సంఘటనపై పార్లమెంట్ ఉభయ సభలలోని సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

హైదరాబాద్‌లో వైమానిక దళం ఎకాడమీ ఏర్పాటు

రాజ్యసభలో శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—హైదరాబాద్ జిల్లాలో ఒక వైమానికదళం ఎకాడమీని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్టు రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ నేడు రాజ్యసభలో వెల్లడించారు.

శ్రీ ఆర్. ఎస్. ఖండేకర్ అడిగిన ప్రశ్నకు బదులు చెబుతూ దాన్ని దళవారీగా అమలుజరపనున్నట్టు మంత్రి తెలియజేశారు.

ఇండియా చేతి నాలుగు వికెట్లకు 145 పరుగులు

కాన్పూర్, ఫిబ్రవరి 18 —ఇంగ్లండ్, ఇండియా జట్టుల మధ్య ఇక్కడ జరుగుతున్న అయిదవ క్రికెట్ టెస్ట్‌లో నేడు మూడవ రోజున ఆట ముగిసే సమయానికి ఇండియా జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది.

మొన్న ఆట ముగిసే సరికి ఇండియా జట్టు ఒక వికెట్ నష్టానికి 9 పరుగులు చేసింది. ఆ రోజున జడేజా అయిదు పరుగులు చేసి టిట్మస్ చేతిలో దొరుకున్నాడు.

నేడు ఆట ప్రారంభించగానే మంజేరేకర్ ఒక పరుగు చేసి మొత్తం అయిదు పరుగులు ప్రైస్ బౌలింగ్‌లో దొరుకున్నాడు.

మంజ్రేకర్ 33 పరుగులు చేసి టిట్మస్ బౌలింగ్‌లో దొరుకున్నాడు.

హనుమంతసింగ్ 24 పరుగులు చేసి టిట్మస్ చేతిలో దొరుకున్నాడు.

సర్దేశాయ్ 66, పటౌడీ 6 పరుగులు చేసి ఇంకా బ్యాట్ చేస్తున్నారు. స్కోరు 6.

మరికొద్ది రోజులలో కొత్త సంవత్సరానికి చెరకు ధరల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

కేంద్ర ప్రభుత్వం 1964-65 సంవత్సరంలో చెరకు ధరలను కొద్ది రోజులలో ప్రకటించనున్నట్టు ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ ప్రకాష్ వీరశాస్త్రి, మరికొందరు సభ్యులు వేసిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, చక్కెర ఉత్పత్తిని హెచ్చించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఫలితంగా కొత్తగా చక్కెర ఫ్యాక్టరీలు స్థాపనకు 200 పైగా దరఖాస్తులు చేరిన వన్నాడు.

ఈ దరఖాస్తులు ప్రస్తుతం పరిశీలనలో వున్నవని, మరి రెండు, మూడు వారాలలో వైనెస్సులు మంజూరు చేసే విషయమై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించగలదని ఒక ప్రశ్నకు పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ ఎ. ఎమ్. సింధే సమాధానమిస్తూ, ఈమధ్య చెరకు పంట కిలోగల ఎకరాల సంఖ్య కొంత పెరిగిన మన్నాడు.

అయితే ఇటీవల చెరకు ధరలను పెంచడం దీనికి కారణంగా భావించరాదన్నాడు.

కొన్ని ప్రశ్నలకు శ్రీ థామస్ బదులు పలుకుతూ పెక్కు రాష్ట్రాలు అదనపు చక్కెర కోటాను కోరుతున్నవని, కాని ఎక్కువగా కేటాయించడం సాధ్యపడడం లేదని అన్నాడు.

1964 ఫిబ్రవరి 19 బుధవారం
శ్రీ శోభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ షష్ఠి
షష్ఠి : ప॥ 9_57
భరణి : రా॥ 12_20
వర్జ్యం : ప॥ 10_43 నుంచి 12_14 వరకు

1964 ఫిబ్రవరి 20 గురువారం
శ్రీ శోభకృతునామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ సప్తమి
సప్తమి : ఉ॥ 7_55
అష్టమి : తె॥ 5_53
కృత్తిక : రా॥ 11_00
వర్జ్యం : ప॥ 11_40 నుంచి 1_11 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

పాకిస్తాన్ వైఫల్యం!

కాశ్మీర్ సమస్యపై ఒక తీర్మానం చేయడమో, సభ్యులందరి అభిప్రాయాన్ని (కాన్సెన్సస్) ప్రకటించడమో ఏదీ చేయకుండానే భద్రతాసంఘం సమావేశం వాయిదా పడింది. ఇది ఇండియాకు ఘన విజయం కాకపోవచ్చు గాని, పరాజయం కూడా కాదు. అసలు ఈ సమావేశానికి కారకులూ పాకిస్తానే కనుక, దానికి మాత్రం ఇది పరాజయంగానే భావించాలి.

శ్రీ చాగ్లా నిన్న న్యూయార్కులో చెప్పినట్టు పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో రిక్త హస్తాలతో కరాచీ తిరిగి వెళ్లాడు. తన ప్రభుత్వాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి తాను వెళ్ళవలసివుందని, దానికి వీలుగా సమావేశం వాయిదా పడాలని ఆయన కోరాడు. ఆయన తన ప్రతినిధివర్గానికి నాయకుడు మాత్రమే కాడు; పాకిస్తాన్ విదేశాంగ మంత్రి కూడా. అయినప్పుడు, తన ప్రభుత్వంనుంచి కొత్తగా ఆదేశాలు పొందాలసడం కేవలం సాకుమాత్రమే కావచ్చు. లేక శ్రీ చాగ్లా ఛలోక్తిగా అన్నట్టు నేడు కరాచీ వస్తున్న వైస్రాయ్ ప్రధాని సలహాను కూడా ఆయన తీసుకోగోరుతున్నాడేమో!

ఏమైనా, ప్రస్తుతానికి పాకిస్తాన్ ప్రయత్నాలు విఫలమైనట్టే చెప్పాలి. సమావేశం ప్రారంభమైనప్పుడు భద్రతా సంఘ సభ్యుల ధోరణి పాకిస్తాన్‌కే అనుకూలంగా వున్నట్టు కనబడిన మాట నిజమే. బ్రిటన్, అమెరికాలు కొన్ని చిన్న రాజ్యాలను ఒత్తిడిచేసి పాకిస్తాన్‌కు అనుకూలమైన తీర్మానం ప్రవేశ పెట్టించడానికి శక్తిమేరా యత్నించాయి. కాని సమావేశం సాగినకొద్దీ, భద్రతాసంఘంలో అధిక సంఖ్యాకులు ఇండియాకు సమ్మతం కాని తీర్మానం చేయడానికే కాక; సామాన్యాభిప్రాయాన్ని వెల్లడించడానికి కూడా వ్యతిరేకంగా వున్నట్టు తేలిపోయింది. ఈ పరిస్థితిలో రష్యా, చెకొస్లొవాకియా మినహా మిగతా సభ్య రాజ్యాలపై మరికొంత ఒత్తిడి తేవడానికి బ్రిటన్, అమెరికాలకు వ్యవధి కావలసివచ్చింది. ఈ కారణంచేతనే సమావేశం నిరవధికంగా వాయిదా పడాలని పాకిస్తాన్ కోరినట్టు భావించాలి.

ఈ సారి భద్రతాసంఘం సమావేశంలో నైతేనేమి, దానికి తెరవెనుక జరిగిన "భాగోతం"లో నైతేనేమి ఒక విషయం మాత్రం అస్పష్టంగా తేలిపోయింది. కాశ్మీర్ విషయంలో అమెరికా, బ్రిటన్ [illegible] ప్రయోజనంలేదు. ఈ వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కారం కావడమే తమకు కావలసిందని, తమ కెట్టి స్వార్థ ప్రయోజనాలులేవని, తాము తటస్థులమని ఇన్నాళ్లుగా అవి చెబుతున్న మాటలన్నీ బూటకాలేనని స్పష్టమైంది. అవి పూర్తిగా పాకిస్తాన్‌ను సమర్థిస్తున్నాయి. కాశ్మీర్‌ను వీలైతే దానికి కట్టబెట్టడానికే అవి యత్నిస్తున్నాయి. అంతేకాదు; ఏదో విధంగా ఇండియాను భంగపరచాలని వాటి ప్రయత్నం. ఈ విషయం ముఖ్యంగా బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ ప్రసంగంలో పూర్తిగా వ్యక్తమైంది. భద్రతా సంఘంలో కనీసం కాశ్మీర్ వివాదానికి సంబంధించినంత వరకు మనం నమ్ముకోదగిన రాజ్యాలు సోవియెట్ యూనియన్, చెకొస్లొవాకియాలు మాత్రమే.

భద్రతా సంఘం తిరిగి ఎప్పుడు సమావేశమవుతుందో తెలియదు. ఎప్పుడు సమావేశమైనా, సోవియెట్ వీటో భయం కారణంగా ఈసారి ఎట్టి తీర్మానానికి అమెరికా, బ్రిటన్‌లు సాహసించకపోవచ్చు. ఇండియాకు వ్యతిరేకంగా సభ్యుల సామాన్యాభిప్రాయ ప్రకటన చేయించడం కూడా సాధ్యం కాకపోవచ్చు. ఇండియా తన వైఖరిని నిర్మొగమాటంగా, ఎట్టి అనుమానాలకు ఆస్కారం లేకుండా తెలియజేసింది. భద్రతాసంఘం ఎన్నడో చేసిన తీర్మానాలకు కాలదోషం పట్టింది. కాశ్మీర్‌లో ఇక ప్లెబిసైట్ ప్రసక్తి లేదు. ఈ సమస్య ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యనే పరిష్కారం కావలసి వుంది గాని, అమెరికా సూచిస్తున్నట్టు మధ్యవర్తిత్వం ప్రసక్తి కూడా లేదు. తమ సైనిక కూటాలలో సభ్యదేశమైన కారణాన పాకిస్తాన్‌ను సంతోష పెట్టడమే వైఖరిగా పెట్టుకొన్న బ్రిటన్, అమెరికాలు ఈ విషయాన్ని గుర్తించడం మంచిది.

శ్రీ సర్పపుర మాహాత్మ్యం

శ్రీ బులుసు వెంకటేశ్వర్లు రచించిన కావ్యం కృతిసమర్పణ

కాకినాడ, ఫిబ్రవరి 18,— ప్రసిద్ధికెక్కిన దేవాలయముల సంగ్రహ చరిత్ర, అందలి దైవముల మాహాత్మ్యము ప్రశంసిస్తూ, నిత్య పారాయణానుకూలములగు శతకములను వ్రాసి ప్రకటించడానికి నిర్ణయించుకొన్న శ్రీ బులుసు వెంకటేశ్వర్లు శ్రీ మహాశివరాత్రినాడు ఇచటకు సమీపమున గల శ్రీ సర్పమున నున్న శ్రీ భావనారాయణ స్వామిపేర "శ్రీ భావనారాయణ శతకము" "శ్రీ సర్పపుర మాహాత్మ్యము" అను గ్రంథములను రచించి ప్రకటించి శ్రీ స్వామి వారికి కృతి సమర్పణ మహోత్సవమును గావించిరి.

సహస్ర నామార్చన బహువిధపూజాదికము లైన పిదప శ్రీ భావనారాయణస్వామి ఆలయ మంత్రపుమన జరిగిన సభలో శ్రీ వెంకటేశ్వర్లు దేవాలయముల, దైవముల మాహాత్మ్యమును ప్రశంసించిరి. తాము రచించిన కృతులనుంచి కొన్ని భాగములు, కొన్ని పద్యములు హృదయంగమముగ చదివి వినిపించిరి. సర్పరూపియైన అనంతు డిక్కడ తపస్సు చేయుట, అందుకు మెచ్చి విష్ణువు ప్రత్యక్షమై అతనిని తన శయ్యగా నంగీకరించుట, అతని కోరికపై విష్ణువు భావనారాయణ స్వామి యను పేర నచట నిల్చుట, సర్పరూపియగు అనంతుని శరీరమున దేహముడపటికివచ్చుటచే ఆ ప్రదేశము నకు సర్పపురమని పేరు వచ్చుట, తదుపరి నారద మహర్షి ఆ స్వామినచట ప్రతిష్ఠించుట మున్నగు విషయములు బ్రహ్మవైవర్త పురాణము నుంచి తీసినవని చెప్పారు.

శ్రీ పి. శ్రీధామం (పి. ఆర్. ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాలు) శ్రీ వెంకటేశ్వర్లు సారస్వత కృషిని ప్రశంసించారు. శ్రీ పి. భక్తవతి కావ్య ప్రసంగించారు.

దేవస్థానం కార్యకర్తలైన శ్రీ భావారావు [illegible] నుంచి సేట్టుతో [illegible]

"భద్రతాసంఘం సమావేశంలో పాకిస్తాన్ సాధించింది పూజ్యం"

భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ చాగ్లా ప్రకటన

అయితే కరాచీ తిరిగి ఏదో ఒక మిషతో కాశ్మీర్ సమస్యను చర్చకు ప్రతిపాదించవచ్చునని అభిజ్ఞుల భావన

న్యూయార్క్, ఫిబ్రవరి 18—

భద్రతా సంఘంలో కాశ్మీర్‌పై చర్చను కోరిన పాకిస్తాన్ తన లక్ష్యాన్ని సాధించలేకపోయిందని భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ఇక్కడ చెప్పారు.

ఇదిలా వుండగా కాశ్మీర్ సమస్యపై చర్చ జరపడానికి తిరిగి సమావేశం కావలసిందిగా పాకిస్తాన్ భద్రతా సంఘాన్ని కోరవచ్చునని దౌత్యవర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ జుల్ఫీకర్ అలీ భుట్టో వట్టిచేతులతో తన దేశానికి తిరిగి వెడుతున్నారని, బహుశా కరాచీ వస్తున్న వైస్రాయ్ ప్రధాని టి. ఎన్-కైకి "మనసారా స్వాగతం" చెప్పి, మన్ననలను పొందడానికి ఆయన వెళ్ళి వుండవచ్చునని శ్రీ చాగ్లా అన్నారు.

పాక్ ప్రభుత్వం నుంచి ఆదేశాలు పొందడానికి వీలుగా భద్రతాసంఘం సమావేశాన్ని వాయిదా వేయాలన్న శ్రీ భుట్టో అభ్యర్థనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కాశ్మీర్ వ్యవహారాన్ని ఎలా నడపాలన్న విషయంపై టి ఎన్-కై నుంచి శ్రీ భుట్టో ఆదేశాలు పొందగోరారేమో తనకు తెలియనని చెప్పారు.

భద్రతాసంఘం సమావేశం నిరవధికంగా వాయిదా పడిన తర్వాత శ్రీ చాగ్లా పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ విషయాలను పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రతినిధి సర్ పాట్రిక్ డీన్ చేసిన ప్రకటన ఇండియాకు అసంతృప్తిని కలిగించినదా? అని ఒక విలేకరి ప్రశ్నించగా అది దురదృష్టకరమైన ప్రకటన అని ఆయన అన్నారు.

తాను న్యూయార్క్ వచ్చే ముందు లండన్‌లో బ్రిటిష్ ప్రధాని సర్ అలెక్ డగ్లస్ హ్యూమ్‌ను కలుసుకొని చర్చలు జరిపానని ఆయన చెప్పారు.

బ్రిటన్ ఇండియాను సమర్థించకపోయినప్పటికి నిష్పక్షపాత వైఖరిని అవలంబించగలదని తాను భావించానని, కాని బ్రిటన్ మిక్కిలి పక్షపాత వైఖరిని ప్రదర్శించినదని ఆయన తెలియజేశాడు.

కాశ్మీర్ సమస్యను న్యాయశాస్త్రరీత్యా పరిశీలించడం అవాస్తవం కాగలదని సర్ పాట్రిక్ డీన్ పేర్కొనడం తన శ్రేణిలో ఆశ్చర్యాన్ని కలిగించినదని ఆయన అన్నారు.

న్యాయసూత్రాలపట్ల ఇంగ్లండుకు విశ్వాసం వున్నదని తాను అనుకొంటున్నానని, బ్రిటిష్ పార్లమెంటు చేసిన చట్టంపైనే తాము ఆధారపడి వున్నామని, పార్లమెంటు ఆమోదించిన చట్టానికి ఇంగ్లండ్ కట్టుబడి వుండాలని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ దురాక్రమణను గురించి ఢిల్లీ కూడా ఫిర్యాదు చేసిన విషయాన్ని, పలుసార్లు భద్రతాసంఘానికి నివేదించిన విషయాన్ని శ్రీ డీన్ విస్మరించి ఇండియా, పాకిస్తాన్ వాదాలను సమం చేయడం గర్హనీయమని ఆయన అన్నాడు.

సేటికి కూడా కాశ్మీర్‌లో నాలుగింట రెండు వంతుల భూభాగం పాకిస్తాన్ అక్రమ స్వాధీనంలో వున్నదన్న సంగతి మరువరాదని ఆయన విలేకరులతో చెప్పాడు.

మత కలహాల విషయంలోకూడా ఇండియా, పాకిస్తాన్‌లను సమం చేయడానికి శ్రీ డీన్ ప్రయత్నించారని, న్యూఢిల్లీలో తన హై కమిషనర్ వున్నప్పటికి, అసలు ఏం జరిగినదో బ్రిటన్ ఇంతవరకు తెలిసికొనలేదని ఆయన అన్నారు.

"మత యుద్ధానికి ఇండియా ప్రోత్సహించినదా? పాకిస్తాన్ చేసినట్టుగా మత కలహాలను పురికొల్పినదా"? అని ఆయన అడిగారు.

"ఖచ్చితంగా బ్రిటన్ వైఖరి నిష్పాక్షికమైనదికాదు. న్యాయసమ్మతమైనదీ కాదు. చెడును ఖండించడానికి వ్యతిరేకించే వైఖరిని అది అవలంబించింది" అని అన్నారాయన.

అమెరికా వైఖరి

అమెరికా వైఖరి కూడా తన కెంతో నిరుత్సాహాన్ని కలిగించినదని ఆయన పేర్కొన్నారు.

అమెరికా ప్రతినిధి ప్రసంగం కూడా బ్రిటిష్ ప్రతినిధి ప్రసంగం ధోరణిలోనే వున్నదని, కాకపోతే కొంచెం తక్కువ స్థాయిలో వున్నదని ఆయన అన్నారు.

పాక్ దురాక్రమణను గురించి ప్రస్తావించడానికి అమెరికా ప్రతినిధి నిరాకరించారని, ఇండియా వాదాలను వేటినీ ఆయన పరిశీలించలేదని శ్రీ చాగ్లా చెప్పారు.

తీర్మానాన్ని ప్రతిపాదించాలన్న వాంఛ వాషింగ్టన్‌కు వున్నట్టు కన్పించడం లేదని, పాత తీర్మానాలను మార్చడం ద్వారా వాస్తవ పరిస్థితిని గుర్తించాలని అమెరికా ప్రతినిధి అభిప్రాయపడుతున్నారని, ఆయన ప్రసంగంలో ముఖ్యమైన విషయం ఇదేనని శ్రీ చాగ్లా వివరించారు.

అయితే పాత విషయాలను ప్రస్తావించడం సముచితం కాదని, మనం 1964లో వున్నందువల్ల వాస్తవికతను ఎదుర్కొనడం మంచిదని ఆయన చెప్పారు.

సోవియెట్ ప్రతినిధి ప్రకటనను గురించి ఆయన ప్రస్తావిస్తూ, కాశ్మీర్ ప్రజలు తమ [illegible] నిర్ణయించుకొనేందుకు [illegible]

రష్యా వైఖరి ఇందులో ప్రస్ఫుట మవుతున్నదని చెప్పారు.

ఫ్రాన్సు వైఖరి ఎలా వున్నదని ఒక విలేకరి ప్రశ్నించగా అమెరికా, బ్రిటన్‌లకంటె వారివాదమే కొంత అనుకూలంగా వున్నదని, తీర్మానాలను గురించికాని, ప్లెబిసైట్‌ను గురించికాని, స్వయం నిర్ణయాధికారాన్ని గురించికాని వారు ప్రస్తావించలేదని ఆయన తెలియజేశారు.

ఉభయ దేశాల మధ్య సంప్రతింపుల ద్వారానే సమస్యను పరిష్కరించవచ్చునని ఫ్రాన్సు పేర్కొన్నదని ఆయన అన్నారు.

అమెరికా, బ్రిటన్‌లు చెబుతున్నట్టు తీర్మానాలను గురించి పేర్కొంటూ, కాశ్మీర్ సమస్యను ఇండియాకు క్లిష్టతరం చేస్తున్నవని ఆయన చెప్పారు.

చైనా దురాక్రమణ ప్రమాదాన్ని ఇండియా శక్తిమంతంగా రూపొంది ఆ దురాక్రమణను ఎదుర్కొనాలన్న విషయాన్ని అమెరికా దృష్టిలో పెట్టుకొన్నదనే తాను భావిస్తున్నానని, అయితే పాకిస్తాన్‌ను సమర్థించడం ద్వారా భారతదేశాన్ని దుర్బలం చేయడానికి అది ఎందుకు ప్రయత్నించాలని ఆయన అడిగారు.

ఈసారి భద్రతాసంఘం చర్చలలో ఇండియాకు విజయం లభించినదని మీడియా భావిస్తున్నారా, అని ప్రశ్నించగా, తాను అందుకు మరొక రీతిగా సమాధాన మివ్వగలనని, అదేమిటంటే పాకిస్తాన్ తాను సాధించదలచుకొన్నది సాధించలేక విఫలమయినదని ఆయన అన్నారు.

భద్రతాసంఘం సభ్యులకు, ఇండియా పాకిస్తాన్‌లకు మధ్య ఏకాభిప్రాయం కుదిరే విషయంపై జరిగిన చర్చలను గురించి ఆయన ప్రస్తావిస్తూ, తాము తమ వైఖరికి అనుగుణంగా వీలయినన్ని మినహాయింపులు చేశామని, ఏకాభిప్రాయం విషయంలో ఎటువంటి ఒప్పందం కుదరక పోవడం ఇండియా తప్పుకాదని ఆయన చెప్పాడు.

ఉన్నత న్యాయస్థానమైన భద్రతాసంఘం నుంచి కొన్ని సౌకర్యాలను పొందే నిమిత్తం పాకిస్తాన్ ప్రత్యేకమైన ఫిర్యాదును చేసినదని, కాని అది ఎలాంటి సౌకర్యాన్ని పొందలేకపోయినదని, ఖాళీ చేతులతోనే పాక్ ప్రతినిధి వర్గం గృహస్థుఖమైనదని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్యపై సంప్రతింపులు జరపడానికి ఇండియాసంసిద్ధంగా వున్నదని ఆయన పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం తిరిగి ఎప్పుడు సమావేశం కావచ్చునని అడుగగా, అలాంటిది జరగదోదని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన సమాధాన మిచ్చారు.

కాశ్మీర్‌లో బహిరంగంగా తిరుగుబాటు ప్రారంభమైనదని, ఆ రాష్ట్రాన్ని ఇండియాలో విలీనం చేసేస్తున్నారని పాకిస్తాన్ ఫిర్యాదు చేసినదని, అయితే ఈ వాదాలను బలపరచడంలో అది విఫలమయినదని ఆయన అన్నారు.

తిరిగి భద్రతాసంఘం సమావేశం కావాలంటే పాకిస్తాన్ కొత్త వాదాన్ని సృష్టించవలసి వుంటుందని, కాని అలాంటి పరిస్థితి ఏర్పడబోదని తాము విశ్వసిస్తున్నామనిఆయన చెప్పారు.

శ్రీ జడ్. ఏ. భుట్టో ప్రకటన

భద్రతాసంఘం సభ్యులు ఇష్టాగోష్ఠిగా చర్చించిన "కాశ్మీర్ పత్రకాన్ని తాము ఆమోదించ జాలమని" పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఏ. భుట్టో నిన్న ఇక్కడ ప్రకటించారు.

శ్రీ భుట్టో ప్రతికా గోష్ఠిలో మాట్లాడుతూ, కాశ్మీర్ ప్రజల అభిప్రాయాన్ని గురించి ఈ పత్రకంలో ఎట్టి ప్రస్తావన జరగలేదని చెప్పారు.

ఇతరుల మధ్యవర్తిత్వంతో బహుళ సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ మధ్యవర్తిత్వంతో ఇండియా, పాకిస్తాన్‌లు సంప్రతింపులు జరపాలని ఈ పత్రకంలో పేర్కొన్నారని ఆయన వెల్లడించారు.

"కాశ్మీర్ సమస్యపై చర్చ పూర్తి కాలేదట"

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం సమావేశంలో చర్చ ముగియలేదని, సమావేశం వాయిదా పడినదని ఆయన అన్నారు.

పాకిస్తాన్ వట్టి చేతులతో తిరిగి వెడుతున్నదన్న శ్రీ చాగ్లా వ్యాఖ్యను గురించి ఆయన ప్రస్తావిస్తూ విజయం పొందామన్న భ్రమతో వెళ్ళడం కంటే వట్టిచేతులతోనే వెళ్ళడం మంచిదని చెప్పారు.

భవిష్యత్తులో పాకిస్తాన్ ఇండియాతో త్రైపాక్షిక చర్చలు జరపగలదా? అని అడుగగా, ఇదికరకు జరిగిన చర్చలలో తాము [illegible]

అయితే తిరిగి చర్చలు జరపడానికి తాము సిద్ధంగానే వున్నామని ఆయన సమాధాన మిచ్చారు.

భద్రతాసంఘం తిరిగి సమావేశం కావాలని పాకిస్తాన్ కోరగలదట

కాశ్మీర్ సమస్యను చర్చించడానికి మరొక పక్షం రోజులలో భద్రతాసంఘం సమావేశం కావాలని కోరడానికి పాకిస్తాన్ సంకల్పించినదని అభిజ్ఞ దౌత్యవర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

భద్రతాసంఘంలోని కొన్ని సభ్యదేశాలు పాకిస్తాన్‌లో జరిపిన చర్చలవల్ల ఈ అభిప్రాయం కలిగినట్టు దౌత్యవర్గాలవారు చెప్పారు.

సంఘం తిరిగి సత్వరమే సమావేశం కావాలన్న తన అభ్యర్థనను సమర్థించుకొనే నిమిత్తం, కాశ్మీర్‌లో గాని, ఆజాద్ కాశ్మీర్‌లో గాని, కొత్త పరిణామాలను ఉత్పన్నం చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నదని ఇక్కడ అభిప్రాయపడుతున్నారు.

టి ఎన్-కై కరాచీ పర్యటన ఫలితంగా పాశ్చాత్య దేశాలలోను, మాస్కోలోను కలుగ గల పర్యవసానం దృష్ట్యా తన దౌత్య సంబంధమైన కృషి విజయవంతం కాగలదని పాకిస్తాన్ భావిస్తున్నదని అభిజ్ఞవర్గాల వారు వివరించారు.

కాశ్మీర్ సమస్యపై చర్చ జరపడానికి భద్రతాసంఘం తిరిగి మూర్చి రెండవ తేదీ తర్వాత సమావేశం కాగలదన్న విషయాన్ని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో నిన్నటి తన పత్రికా గోష్ఠిలో చూచాయగా తెలియజేశారు.

ప్రస్తుత సమావేశంలో అపజయం పొందిన కారణంగా శ్రీ భుట్టో కోపం చెందడంవల్ల పాకిస్తాన్ బెదరింపులను ఎదుర్కొనడానికి ఇండియా దౌత్య రీత్యాను, దేశంలోను తన జాగ్రతలో తాను వుండవలని వుందన్న అభిప్రాయం ఇక్కడి పరిశీలకులకు కలిగింది.

తమ ప్రభుత్వంలో సంప్రతింపులు జర్గడానికి కరాచీ తిరిగి వెడుతున్నారని శ్రీ భుట్టో నిన్న పత్రికా గోష్ఠిలో తెలియజేశారు. అయితే కాశ్మీర్‌లో పరిస్థితిని తెలిసికొనడానికి వీలుగా సమావేశాన్ని వాయిదా వేయాలని ఆయన అంతరముందు భద్రతాసంఘాన్ని కోరాడు.

కాశ్మీర్‌లోను, ఆజాద్ కాశ్మీర్‌లో సంభవించిన పరిణామాలను గురించి తమ ప్రభుత్వానికి కొత్త సమాచారం అందినదని, ఏదయినా అత్యయిక పరిస్థితి ఏర్పడినట్టయితే భద్రతాసంఘం త్వరలోనే సమావేశం కాగలదని, అలా కాని పక్షంలో మార్చి రెండవ తేదీ తర్వాత సమావేశమవుదుందని కూడా ఆయన అన్నారు.

ఈలోపుగా సంఘం అధ్యక్షుడు, సభ్యులు తమ కృషిని కొనసాగించగలరని కూడా ఆయన అన్నారు.

కాశ్మీర్‌ను గురించి పాకిస్తాన్‌కు ఆందోళనకరమైన వార్తలు అందినవట!

తాను కరాచీ తిరిగి వెళ్ళగానే ఆజాద్ కాశ్మీర్, కాశ్మీర్‌లోని తాజా పరిస్థితిని పరిశీలించగలనని ఆయన చెప్పాడు.

ఇండియా అక్రమిత కాశ్మీర్‌ను గురించి పాక్ ప్రభుత్వానికి ఆందోళనకరమైన వార్తలు అందినవని, అక్కడ ప్రారంభమైన కల్లోలాన్ని అదుపులో పెట్టలేదని, పెట్టలేనని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో కల్లోలం విస్తృత మవుతున్నదని, భద్రతాసంఘం వాయిదా పడడంవల్ల అక్కడి పరిస్థితిని గురించి తెలిసికొనడానికి తనకు వీలవుతుందని ఆయన చెప్పాడు.

భద్రతాసంఘం ప్రస్తుతం జరిపిన చర్చల ఫలితాలు ఎలా వున్నా చర్చలు ఇంకా ముగియలేదని, సమావేశం వాయిదా పడడం మాత్రం జరిగినదని ఆయన తెలియజేశారు.

సోవియెట్ యూనియన్ భద్రతాసంఘం చర్చలలో నిర్మాణాత్మకమైన ప్రతిపాదన చేసినదని అయితే రష్యా వైఖరి తమకు విచారాన్నిగాని, సంతోషాన్ని గాని కలిగించ లేదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ భుట్టో ధైర్యాన్ని కూడగట్టుకొనడానికి ఈ మాటలను అని వుంటారని, లేదా కమ్యూనిస్టు చైనాతో సన్నిహిత సంబంధాలను పెర్పరచుకొనగలమన్న బెదరింపులతో అమెరికా, బ్రిటన్‌లను బ్లాక్‌మెయిల్ చేసిన విధంగానే మాస్కోనుకూడా బ్లాక్‌మెయిల్ చేయడంలో విజయం సాధించగలమన్న అభిప్రాయాన్ని ఆయన తన వ్యాసంగంలో వ్యక్తం చేసి వుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

కాశ్మీర్‌లో నాలుగు భారతీయ సైనిక దళాలు వున్నాయని శ్రీ భుట్టో వాదించారు. అయితే పాకిస్తాన్‌కు వున్న తొమ్మిది డివిజన్లలో ఏడు డివిజన్ల సైనికులు కాశ్మీర్‌కు సమీపంలో భారత సరిహద్దుకు సమీపంలో పశ్చిమ పాకిస్తాన్‌లో సమీకృతమై వున్నారని చెప్పగా ఆయన ఎట్టి సమాధానాన్ని ఇవ్వలేదు.

భద్రతాసంఘంలో ఒక తీర్మానాన్ని కాని, ఏకాభిప్రాయ ప్రకటనను కాని తాను సాధించి వుండేవాడినని, అయితే అది తాను అనుకొన్న ఫలితాలను ఇచ్చి వుండేది కాదని, అందువల్ల వాటిని సాధించడంలో విఫలమైనానని శ్రీ భుట్టో చెప్పారు.

ఇండియా, పాకిస్తాన్‌లలోని సమితి ప్రతినిధి డాక్టర్ ఫ్రాంక్ గ్రాహమ్‌ను భద్రతాసంఘానికి ఒక నివేదికను సమర్పించవలసిందిగా ఒత్తిడి చేయడానికి పాకిస్తాన్ ప్రయత్నించినదన్న విషయాన్ని ఈ సందర్భంలో పేర్కొనవచ్చు.

పాకిస్తాన్ ఒత్తిడికి లొంగిపోవడానికి డాక్టర్ గ్రాహమ్ సిద్ధపడినారని, అయితే ఏదేకంతో వ్యవహరించడంవల్ల పాకిస్తాన్ పథకం తారుమారు అయినదని తెలియవచ్చింది.

డాక్టర్ గ్రాహమ్ ఇప్పటికి ఇండియా, పాకిస్తాన్‌లకు సమితి ప్రతినిధిగానే పనిచేస్తున్నారు. ఇందుకు సాలుకు ఆయనకు 40 వేల డాలర్లు లభిస్తున్నాయి.

కాశ్మీర్ సమస్యపై తమ వాదాన్ని సమర్థించవలసిందిగా పాకిస్తాన్ కొమింగ్‌టాంగ్ చైనా ప్రతినిధి వర్గాన్ని కోరినదని, అయితే 1962 నుంచి పరిస్థితులు తారుమారయిన వని పేర్కొంటూ, కొమింగ్ టాంగ్ ప్రతినిధులు ఈ అభ్యర్థనను త్రోసివుచ్చారని తెలియవచ్చి [illegible]

అడ్వకేట్ జనరల్ శ్రీ నరసరాజు రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18—అడ్వకేట్ జనరల్ శ్రీ దువ్వూరి నరసరాజు నిన్న గవర్నర్‌కు తన రాజీనామాను సమర్పించినట్టు తెలుస్తున్నది.

శ్రీ నరసరాజు ఆంధ్రరాష్ట్ర అవతరణ నాటినుంచి అడ్వకేట్ జనరల్‌గా వుంటున్నారు.

శ్రీ నరసరాజు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, పౌరుత్వం మారినప్పుడు అడ్వకేట్ జనరల్‌కూడా రాజీనామా సమర్పించడం సంప్రదాయమని తెలిపారు.

కాని ఆయన రాజీనామాకు కర్నూలు బస్సు రవాణా జాతీయకరణ కేసులో సుప్రీం కోర్టు తీర్పుతో సంబంధం వుండవచ్చునని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

భావసమైక్యసాధనకు ఉపయుక్తమైన విద్య

అవసరమని శ్రీ జాకబ్ వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— భావసమైక్య సాధనకు ఉపయుక్తంగా వుండేటట్టు ఇండియాలోని విద్యావిధానాన్ని రూపొందించాలని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీ రుద్రవిల్లి జాకబ్ సూచించారు.

నిన్న ఇక్కడి అమెరికా సాంస్కృతిక కేంద్రంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనకు శ్రీ జాకబ్ ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో, ఇండియాలో ఉత్తమ విద్యావిధానం అనే అంశంపై మాట్లాడుతూ పైవిధంగా చెప్పారు.

విద్యార్థులలో వ్యక్తిత్వాన్ని పెంపొందించడానికి, మారుతున్న సమాజానికి అనుగుణంగా తమ భావాలను మార్చుకొనడానికి తోడ్పడే విధంగా విద్యా విధానం రూపొందాలని ఆయన నొక్కి చెప్పారు.

గాంధీజీ అనుసరించిన జీవిత విధానం ఆరోగ్యకరమైనదేగాక, ఉదాత్తమైనదనికూడా శ్రీ జాకబ్ అభివర్ణించారు.

వ్యవసాయానికి కేటాయించిన నిధులు

పూర్తిగా వినియోగం కాగలవని మంత్రి ఆశాభావం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—కేంద్రఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న లోకసభలో మాట్లాడుతూ దేశంలోని ప్రస్తుత పరిస్థితి నిబట్టి చూస్తే ఉత్పత్తి దాదాపు తగినంత ప్రోత్సాహం లభించడం లేదని చెప్పడానికి అవకాశం లేదన్నారు.

వ్యవసాయోత్పత్తిని గురించి కొందరు సభ్యులు చేసిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ వచ్చే ఏడాది వ్యవసాయ కార్యక్రమాలకు కేటాయించిన నిధులను రాష్ట్రాలు వినియోగ పరచ గలవన్న విశ్వాసం తనకు కలదన్నాడు.

రాష్ట్రాలకు కేటాయించే సిమెంటు, ఉక్కు వంటివాటి విషయంలో వ్యవసాయ పథకాలకు అత్యధిక ప్రాముఖ్యమివ్వాలని వాటికి సూచించినట్లుగూడా ఆయన చెప్పారు.

పిఠాపురం, ఫిబ్రవరి 18—నిన్న జరిగిన స్థానిక పురపాలక సంఘం అత్యవసర సమావేశంలో ప్రస్తుత కమిషనర్ శ్రీ జె. ఆర్. రామమోహనరావును సత్వరమే బదిలీచేసి, వారి స్థానంలో మరొకరిని నియమించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

కమిషనర్‌పై రేట్‌పేయర్స్ అసోసియేషన్ వారు చేసిన ఆరోపణలను దర్యాప్తు చేయవలసిందిగా అభ్యర్థించారు. 20 మంది సభ్యులలోను 16 మంది తీర్మానాన్ని బలపరిచారు.

దివ్యవాక్యం

అధిక శిస్తు వ్యతిరేక సత్యాగ్రహం : కాంగ్రెసు కర్తవ్యం

జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్ అధిక స్థానాలు సంపాదించి, ఎన్నికల ప్రణాళికలలో ప్రజలకు చేసిన వాగ్దానాలను నెరవేర్చడానికి పూనుకొన్నది. పంచవర్ష ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కార్యక్రమాలు ఎన్నో దేశంలో అమలు జరుగుతున్నాయి. ప్రణాళికలు అమలు చేయుటకు, ప్రణాళికా సంఘం సూచించిన మేరకు ఆదాయాన్ని సమకూర్చుకొనడం రాష్ట్ర ప్రభుత్వం వీలు. బడ్జెట్టు ప్రతిపాదనను ఎన్నో తర్జనభర్జనల తర్వాత శాసన సభ శాసన మండలి ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్నది. అందులకు కొనసాగుతున్న ప్రవాహాన్ని పన్ను పెంచడంలో ప్రతిపక్షాలు చేసిన పెక్కు సూచనలు ప్రభుత్వం సానుభూతితో పరిశీలించింది. మరీ ఎక్కువగా వున్న సందర్భాలలో పన్నులు తగ్గడానికి చర్య తీసికోబడునని ప్రభుత్వం వాగ్దానం చేసింది.

బంజరు భూములు పంపకం చేయడంలో విలంబనం జరుగదుంటా, సత్వర చర్యలు తీసుకొనుటయేగాక, మాజీ సైనికులకు భూపతి కలుగజేసే సదుపాయాలు ఆలోచించాలని కేంద్రం సూచించినందున, బంజరు భూ

మద్రాసు-ఢిల్లీ మధ్య మరొక ఎక్స్‌ప్రెస్ రైలు

వారానికి రెండుసార్లు నడపాలని ప్రతిపాదన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18— ప్రయాణీకుల అవసరాలను తీర్చేనిమిత్తం మద్రాసు-న్యూఢిల్లీ మధ్య వారానికి రెండు సార్లు మరొక ఎక్స్‌ప్రెస్ రైలును నడపాలని తలపెట్టినట్లు రైల్వేల ఉపమంత్రి శ్రీ షా నవాజ్ ఖాన్ నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

మద్రాసు నుంచి ఈ ఎక్స్‌ప్రెస్ రైలు ఆదివారం, బుధవారాలలో బయలుదేరుతుంది. తిరుగా న్యూఢిల్లీ నుంచి అదివారం నాడు, గురువారం నాడు బయలుదేరుతుంది.

ఆంధ్రలో నిరుద్యోగులు

నిన్న లోకసభలో కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్ ఒక ప్రశ్నకు వ్రాత మూలకంగా సమాధానమిస్తూ ఆంధ్రలో 38,975 మంది చదువుకొన్న నిరుద్యోగులు వున్నట్లు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల రిజిష్టర్లలో నమోదు కాబడిందని చెప్పారు.

వీరిలో 2,598 మంది షెడ్యూల్డ్ కులాలకు 1960 మంది షెడ్యూల్డ్ జాతులకు చెందినవారని ఆయన వివరించారు.

ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం

మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ ఉద్యోగుల ప్రభుత్వ భీమా పథకం క్రింద ఆంధ్రలో నెలకొల్పిన ఆసుపత్రుల పురోగతిని గురించి వివరించారు.

ఆసుపత్రుల నిర్మాణానికి ఉద్యోగుల ప్రభుత్వ భీమా సంస్థ ఇంతవరకు 4,98,98,569 రూపాయలను ఆంధ్ర ప్రభుత్వానికి చెల్లించిందని ఆయన తెలియజేశారు.

ఆంధ్రలో ఇప్పటికే మూడు ఆసుపత్రులు నెలకొల్పబడినవని, మరి అయిదు నిర్మాణంలో వున్నవని, మరి రెండింటి నిర్మాణానికి పథకాలు మంజూరు అయినవని కూడా ఆయన తెలియజేశారు.

(7 వ కాలం తరువాయి)

శ్రమ శక్తి కంటే హెచ్చువా వున్నట్టు అంచనా వేయబడిందని ఆయన తెలిపారు.

నాల్గవ పర్ణాళికా కాలంలో జైలు పరిశ్రమలలో యంత్రాలను ప్రవేశపెట్టగలరని. సంజేమ పథకాలను ప్రవేశపెట్టే విషయమై కూడా పరిశీలన జరుగుతున్నదని శ్రీ నరసింహారావు తెలియజేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ శ్రీ నాగేశ్ ఈ సభా వేశానికి ప్రారంభోత్సవం చేశారు.

జైళ్ళ అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎల్. ఎన్. రెడ్డి వందన సమర్పణచేశారు.

"అశోక మెహతా తొలగింపు అనుచితం"

8 మంది పి.ఎస్.పి. సభ్యుల నిరసన

బొంబాయి, ఫిబ్రవరి 18—

శ్రీ అశోక మెహతాను ప్రజాసోషలిస్టు పార్టీ నుంచి తొలగించినందుకు బొంబాయిలోని ప్రముఖ పి. ఎస్. పి. సభ్యులు ఎనిమిదిమంది తమ నిరసన తెలియజేశారు.

శ్రీ అశోక మెహతాను తొలగిస్తూ ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానించడం సహించరాని విషయమని ఈ చర్య వల్ల తీవ్రమైన పరిణామాలు సంభవించగలవని పి.ఎస్.పి. సభ్యులు నిన్న ఇక్కడ చేసిన ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ మెహతాను బహిష్కరించడానికి ముందు ఈ సమస్యను పార్టీ మహాసభ సమగ్రంగా చర్చించవలసి వున్నదని, అటువంటి చర్చ జరగకుండా జాతీయ కార్యవర్గం తనంతట తానుగా నిర్ణయానికి రావడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై క్రిందివారు సంతకాలు చేశారు:

శ్రీయుతులు ఎమ్. హారిస్, ఎఫ్. ఎమ్. ఇంజో. డాక్టర్ అమల్ దేశాయ్, డాక్టర్ శాంతిపటేల్, రామ్‌జోషి. పి. కె. కుంటీ, దినేష్‌తాకూర్, హర్షద్‌భట్‌లు.

అలీన రాజ్యాల మహాసభ

చైనా పాల్గొనే ప్రశ్న లేదని శ్రీ దినేష్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—చైనా అలీన రాజ్యం కాదని చౌ ఎన్-లై ఇటీవల స్పష్టంగా పేర్కొన్న కారణంగా అలీన రాజ్యాల మహాసభలో ఆ దేశం పాల్గొనే ప్రశ్న లేదని ఏదేశాంగ వ్యవహారాలశాఖ ఉపమంత్రి శ్రీ దినేష్ సింగ్ నిన్న లోకసభలో చెప్పారు.

కొన్ని ప్రశ్నలకు శ్రీ దినేష్ సింగ్ సమాధానమిస్తూ, అలీన రాజ్యాల మహాసభ జరిగే తేదీ, స్థలం ఇంకా నిర్ణయం కాలేదన్నారు.

ఈ మహాసభకు సంబంధించిన వివిధ విషయాలపై మన ప్రధాన మంత్రికి, దీనితో సంబంధం గల ఇతర రాజ్యాల అధిపతులకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవని ఆయన అన్నారు.

అయితే, ఈ ఉత్తరప్రత్యుత్తరాలలో జరిగిన సూచన లేవీ ఇంకా తుదిరూపం దాల్చలేదని, పరిశీలనలో వున్నవని ఆయన తెలిపారు.

ఈ మహాసభలో ఏ ఏ దేశాలు పాల్గొనాలన్న అంశంపైగాని, మహాసభ ఏజెండాను గురించి గాని ఇంకా తుదినిర్ణయం జరగలేదని ఆయన వివరించారు.

ఈ అలీన రాజ్యాల మహాసభలో ఇండియాపై చైనా దురాక్రమణను గురించి చర్చ జరగగలదా? అన్న ప్రశ్నకు శ్రీ దినేష్ సింగ్ సమాధానమిస్తూ, రెండు దేశాలమధ్య గల వివాదాలు ఇలాంటి మహాసభలో పరిష్కారం కాజాలవన్నది సాధారణ అభిప్రాయమన్నారు.

కేరళలో 1962-63 వ సంవత్సరంలో 252 లక్షల రూపాయలకు పైగా విలువగల 216 వేల మెట్రిక్ టన్నుల చేపలు లభించినవని ప్రభుత్వం ప్రకటించినట్టు తిరువేంద్రం వార్త.

అల్ప సంఖ్యాకులపట్ల పాక్ అమానుష వైఖరి

ప్రపంచ ప్రజానీకం గుర్తించాలని 38 మంది పార్లమెంటు సభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—

తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకవర్గాలపై జరుగుతున్న దౌర్జన్యాలను గమనించవలసిందని ప్రపంచ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ 38 మంది పార్లమెంటు సభ్యులు నిన్న ఒక ప్రకటన చేశారు.

పాకిస్తాన్‌లో పమోజన ఓటింగ్ హక్కు ప్రాతిపదికపై ఏర్పాటయ్యే శాసన సభలో కూడిన ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొనే వరకు అక్కడి అల్ప సంఖ్యాక వర్గాలవారు శాంతి, సామరస్యాలతో జీవించే అవకాశం వున్నట్టు కనిపించడం లేదని, అంతవరకు ఇండియాకు శరణార్థుల సమస్య అపరిష్కృతంగానే వుండగలదని ఈ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

ఈ ప్రకటనపై పార్లమెంటులోని కాంగ్రెస్ సభ్యులు 21 మంది, పి. ఎస్. పి. సోషలిస్టు పార్టీలకు చెందినవారు ఇండిపెండెంట్లు కలసి మరి తొమ్మిది మంది సంతకాలు చేశారు.

సంతకాలు చేసిన వారిలో ఈ క్రింది వారున్నారు:

శ్రీయుతులు ఎస్. ఎన్. ద్వివేది, గంగా శరణ్‌సిన్హా, డాక్టర్ రామమనోహర్‌లోహియా, డాక్టర్ ఎం. ఎస్. అనే, ఎన్. సి. ఛటర్జీ, ప్రకాశ్‌వీరశాస్త్రి, జి. ఎస్. పఠక్, రఘునాథ్ సింగ్, మహావీరత్యాగి.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకి, కార్యవర్గానికి చెందిన ఇంకా పెక్కుమంది సభ్యులు కూడా సంతకాలు చేసినవారిలో వున్నారు.

వీరు చేసిన ప్రకటనలో యిలా వున్నది:

"ఇటీవల పాకిస్తాన్‌లోని ఖుల్నా లోను, ఇతర ప్రాంతాలలోను అల్ప సంఖ్యాక వర్గాలపై జరిగిన దౌర్జన్యాలు హృదయవిదారకంగా వున్నవి.

"పాకిస్తాన్‌లో ప్రభుత్వం చెప్పుచేతలలో మెలగే పత్రికలు హిందువులపట్ల విద్వేష భావాన్ని ప్రచారం చేయడం, పాక్ ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాలపట్ల వివక్ష చూపడం అంతమయ్యేవరకు అక్కడ తరచుగా యిలాంటి సంఘటనలు తప్పవు.

"ఇది ఇండియాకేగాక నాగరిక ప్రపంచమంతకు ఆందోళన కలిగించే తీవ్ర సమస్య.

"మానవత్వంపై జరిగే ఈ దౌర్జన్యాలను ప్రపంచ ప్రజానీకం గుర్తించవలసిన సమయం ఆసన్నమైనది.

"మన హక్కుల పరిరక్షణకు బహ్యరాజ్య సమితి దీక్ష వహించగా ఇలాంటి దౌర్జన్యాలు జరగడం, వీటి నుంచి అల్ప సంఖ్యాక వర్గాలకు రక్షణ లేకపోవడం విచారకరం.

"ఈ సంఘటనలన్నీ తెలిసికూడా ఒక మిత్రదేశం రాజకీయ కారణాలదృష్ట్యా భద్రతా సంఘంలో పాకిస్తాన్‌ను బలపరచడం, వాస్తవాన్ని విస్మరించి అల్పసంఖ్యాక వర్గాల రక్షణ విషయంలో ఇండియా, పాకిస్తాన్‌లు రెండింటిని ఒకే స్థాయిలో పుంచి మాట్లాడడం బాధాకరం.

"నేడు కాకపోతే పరొకనాడైనా ప్రపంచ ప్రజానీకం వాస్తవాన్ని గుర్తించి పాకిస్తాన్‌లోని నిరంకుశ ప్రభుత్వం తన విధానాలను మార్చుకొనేటట్టు వత్తిడి చేయగలదని మేము ఆశిస్తున్నాము.

"పాకిస్తాన్‌లో పమోజన ఓటింగ్ ప్రాతిపదికపై ఏర్పడిన శాసన సభ్యులతో కూడిన ప్రజాస్వామ్య ప్రభుత్వం నెలకొనడం అవసరమని అక్కడి విజ్ఞులకు మా విజ్ఞప్తి."

శరణార్థులకు అనుమతి పత్రాలు

కలకత్తా, ఫిబ్రవరి 18 — తూర్పు పాకిస్తాన్ నుంచి వలస రాదలచిన శరణార్థులకు ఢాకాలోని ఇండియన్ హైకమిషన్ కార్యాలయం వారు అనుమతి పత్రాలు పంచిపెట్టడం ఆపుచేశారని ఇక్కడ కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలు నిన్న పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో కొంత అలజడి కలిగించారు.

ఈ విషయమై ఒక సభ్యుడు వాయిదా తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి యత్నించగా ఆ సమయంలో సభకు అధ్యక్షత వహించిన డిప్యూటి స్పీకర్ అందుకు అనుమతించలేదు.

డిప్యూటి స్పీకర్ తన నిర్ణయాన్ని ప్రకటించగానే పలువురు ప్రతిపక్ష సభ్యులు, ఒక కాంగ్రెస్ సభ్యుడు లేచి నిలబడి ఈ విషయంపై తాము చర్చించడానికి అనుమతించాలని, లేదా ప్రభుత్వం వాస్తవ పరిస్థితిని వివరించాలని కోరారు.

ఢాకాలోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం నిబ్బంది శరణార్థుల పట్ల సరిగా వ్యవహరించడం లేదని కూడా వారన్నారు.

వాయిదా తీర్మానానికి నోటీసు యిచ్చిన ఫార్వర్డ్ బ్లాకు సభ్యుడు శ్రీ కమల్ గుహ మాట్లాడుతూ ఈ సమస్యపై చర్చ జరిగే వరకు మరే అంశంపై చర్చ జరగడానికి తాము అంగీకరించ బోమన్నారు.

ఆ సమయంలో ముఖ్యమంత్రి సభలో లేనందున పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ దాస్‌గుప్తా, జైళ్ళశాఖామంత్రి శ్రీ జగన్నాథరావేలు మాట్లాడుతూ, తాము భారత ప్రభుత్వానికి వ్రాసి వాస్తవ పరిస్థితిని తెలుసుకుని సభ్యులకు అందజేయగల మన్నారు.

తర్వాత సభవారు నిర్ణీత కార్యక్రమాన్ని కొనసాగించారు.

ప్రతిపక్ష సభ్యుని విజ్ఞప్తి

ఢాకాలోని ఇండియన్ డిప్యూటీ హైకమిషనర్ కార్యాలయంలో అనుమతి పత్రాల వ్యవహారాలను చూసే ప్రధానాధికారిని వెంటనే తొలగించాలని, ఆయన హిందువుల వలస రావడానికి వ్యతిరేకంగా వుండే కార్యకలాపాలు సాగిస్తున్నాడని పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో నిన్న ప్రతిపక్షానికి చెందిన శ్రీ జాటిన్ చక్రవర్తి సూచించారు.

ఈ అనుమతి పత్రాలు బ్లాక్ మార్కెట్‌లో విక్రయించబడుతున్నట్టు తనకు సమాచారం అందినదని కూడా ఆయన అన్నారు.

ఈ అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి భారత ప్రభుత్వంతో సంప్రతించి ఇది ఎంత వరకు వాస్తవమో తెలుసుకోవాలని ఆయన కోరారు.

దానిపై తాను ఈ నెల 24 వ తేదీన ఈ విషయమై ఒక ప్రకటన చేయగలనని ముఖ్యమంత్రి శ్రీ సేన్ తెలిపారు.

న్యూఢిల్లీ అధికారవర్గాల ప్రకటన

న్యూఢిల్లీ: ఫిబ్రవరి 18— ఇండియాకు వలస రాదలచిన అల్పసంఖ్యాక వర్గాల వారికి ఢాకాలోని ఇండియన్ డిప్యూటీ హైకమిషన్ కార్యాలయంవారు అనుమతి పత్రాలను జారీ చేయడాన్ని ఆపుచేసినట్టు కొన్ని కలకత్తా పత్రికలో వెలువడిన వార్తలు నిజం కావని ఇక్కడి అధికార వర్తులవారు తెలిపారు.

ఇండియా ప్రభుత్వం విధానానికి అనుగుణంగా ఢాకాలోని డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వారు అనుమతి పత్రాలను మంజూరు చేస్తున్నారని ఇక్కడ అధికార యూతంగా పేర్కొనబడింది.

న్యాయవాదుల సంఘం అభ్యర్థన

కలకత్తా, ఫిబ్రవరి 18-తూర్పు పాకిస్తాన్ నుంచి ఇక్కడికి వలస వచ్చిన న్యాయవాదుల సంఘం నిన్న కేంద్ర ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తూ, తూర్పు పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాలపై జరిగిన దౌర్జన్యాలను [illegible] తీర్మానం కూడా చేశారు.

"కాశ్మీర్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది"

శ్రీ జయప్రకాశ్ అభిప్రాయం

వారణాసి, ఫిబ్రవరి 18—కాశ్మీర్‌లో ప్రస్తుతం అధికారంలో వున్న ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినదని, అందుచేత అక్కడి పరిస్థితిని చక్కబరచడానికి సాధ్యమైనంత త్వరలో తగు చర్యలు తీసుకొనాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ సూచించారు.

ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోవడమంటే ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడినట్టుగా గుర్తించాలని ఆయన చెప్పారు.

కాశ్మీర్ విషయంలో ఏమైనా మార్పులు చేయడానికి ముందు, అక్కడగల అన్నివర్గాల ప్రజల ప్రతినిధులతోను సంప్రతించడం సముచితమని శ్రీ జయప్రకాశ్ సూచించారు.

మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం అపహరణ సందర్భంలో కాశ్మీర్‌లో ప్రదర్శనలు జరిగినప్పుడు వారిపై పోలీసు కాల్పులు జరగడం గర్హనీయమని ఆయన అన్నారు. కాల్పుల సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు.

ప్రవక్త పవిత్ర కేశం అపహరణ సంఘటనను అవకాశంగా తీసుకుని పాకిస్తాన్‌లో మత కల్లోలం చెలరేగడానికి అక్కడి ప్రభుత్వం, పత్రికల దుష్ప్రచారం చేసి తోడ్పడినందుకు శ్రీ జయప్రకాశ్ విమర్శించారు.

కాశ్మీర్‌లో సర్వోదయ ఉద్యమం

కాశ్మీర్‌లో సర్వోదయ ఉద్యమాన్ని ప్రారంభించడం అవసరమని ఆయన నొక్కి చెప్పారు.

పవిత్ర కేశం అపహరణ సందర్భంలో రాష్ట్రంలో అల్లర్లు రేకెత్తకుండా తీవ్ర కృషి చేసిన శాంతిదళం కార్యకర్తలు "శాంతిసేన" పేరుతో ప్రత్యేక సంఘంగా ఏర్పడి పని చేయడం యుక్తమని ఆయన చెప్పారు.

మహాభారతప్రచురణ

ఉస్మానియా యూనివర్శిటీ నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — నిన్న ఇక్కడ జరిగిన ఉస్మానియా యూనివర్శిటీ స్నాతకోత్సవంలో యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. ఎస్. రెడ్డి వార్షిక నివేదికను సమర్పించారు.

యూనివర్శిటీలోని తెలుగు శాఖవారు, సంపూర్ణమైన భూహా భారత గ్రంథాన్ని ప్రచురించడానికి నిశ్చయించారని. ఇది బృహత్తర పథకమని నివేదికలో తెలియజేశారు.

మిన్నిసోటా (అమెరికా) యూనివర్శిటీలో తాము ఒప్పందం కుదుర్చుకున్నామని, ఈ ఒప్పందం ప్రకారం రెండు యూనివర్శిటీలకు చెందిన అచార్యులను పరస్పరం మార్పిడి చేసుకునే పథకం అమలుజరుగుతుందని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

అమెరికాలోని స్త్రీల కళాశాలల అధ్యక్షులు ఇటీవల ఉస్మానియా యూనివర్శిటీని సందర్శించారని, అధ్యాపకులను పరస్పరం మార్చుకొనే సంకల్పంతో ఇక్కడి స్త్రీల కళాశాలలను వారు సందర్శించారని ఆయన తన నివేదికలో తెలియజేశారు.

రంగపూర్‌లోని అజ్జ్వేటరీ భవన నిర్మాణం పూర్తి చేయబడినదని, దోమల నిర్మాణంలో సాంకేతికమైన కొన్ని చిక్కులు వున్నందువల్ల టెలిస్కోప్‌ను నెలకొల్పడానికి కొంత కాలం పట్టగలదని ఆయన వివరించారు.

వరంగల్లు, సికింద్రాబాద్ కళాశాల భవనాలపై మరొక అంతస్తును నిర్మించే ప్రతిపాదన కలదని తెలియజేశారు.

ప్రాంతీయ కమిటీ సిఫార్సులపై మూడు కోట్ల రూపాయల ధర్మాదాయాన్ని ప్రభుత్వం మంజూరు చేసినప్పటినుంచి యూనివర్శిటీ ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని శ్రీ రెడ్డి తన నివేదికలో పేర్కొన్నారు.

బెంగుళూరులోని భారత ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో అయిదు, మూడు కిలోవాట్ల కమ్యూనికేషన్ ట్రాన్స్ మిటర్లను ఉత్పత్తి చేయడానికి పశ్చిమ జర్మనీ కంపెనీతో కుదుర్చుకొన్న ఒప్పందంపై ఫిబ్రవరి 17వ తేదీన సంతకాలు జరిగాయి.

గురించిన వాస్తవ సమాచారాన్ని తెలుసుకొనడానికి భారత ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయవాదుల సంఘం సహాయాన్ని, రెడ్‌క్రాస్ సంస్థ సహాయాన్ని స్వీకరించాలని కోరింది.

అస్సాంలోని పాండులో హర్తాళ్

గౌహతి, ఫిబ్రవరి 18 — తూర్పు పాకిస్తాన్‌లో అల్ప సంఖ్యాకవర్గాలపై జరుగుతున్న అత్యాచారాల పట్ల నిరసనగా నిన్న పాండులో పూర్తి హర్తాళ్ జరిగింది.

అన్ని దుకాణాలు, పాఠశాలలు, కళాశాలలు మూసివేశారు.

తర్వాత జరిగిన పెద్ద బహిరంగ సభలో తూర్పు పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాక వర్గాలపై జరుగుతున్న దౌర్జన్యాలను నిరసిస్తూ తీర్మానం ఆమోదించారు.

తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చే శరణార్థులపై గల నిర్బంధాలన్నిటిని తొలగించవలసిందని భారత ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం కూడా చేశారు.

షిల్లాంగ్‌లో అల్లరి మూకపై కాల్పులు

ఇద్దరి మృతి: 16 మందికి గాయాలు

బారాబజార్ ప్రాంతంపై అజమాయిషీ సైన్యానికి అప్పగింత

షిల్లాంగ్, ఫిబ్రవరి 18—

నిన్న ఇక్కడ బారాబజార్ ప్రాంతంలో అల్లరి మూకను చెదరగొట్టడానికై పోలీసులు కాల్పులు జరపగా, ఈ సంఘటనలో ఇద్దరు మరణించారు; మరి 16 మంది గాయపడ్డారు.

బారాబజార్‌లో గత 12వ తేదీన ఎక్సయిజ్ నిబ్బంది దాడి జరిపినప్పుడు జరిగిన ఒక సంఘర్షణలో కొందరు పోలీసులు, ఎక్సయిజ్ అధికారులు గాయాలు తగిలినవి.

ఆ సంఘర్షణను పురస్కరించుకుని పోలీసులు నిన్న ఉదయం 21 మందిని అరెస్టు చేయడంతో ఈ సంఘటన జరిగింది.

ఈ అరెస్టులు జరిగిన తర్వాత ఒక అల్లరి మూక విల్లు, అమ్ములు ధరించి పోలీసులను ఎదుర్కొన్నదని, రాళ్ళుకూడా రువ్వినదని పోలీసులు తెలిపారు.

దీని ఫలితంగా పదిమంది పోలీసులు గాయపడ్డారని, వీరిలో ఆరుగురికి తీవ్రంగా గాయాలు తగిలినవని వారన్నారు.

నిన్న మధ్యాహ్నానికి పరిస్థితి చురుకుదేలిందనంతరం బారాబజార్ ప్రాంతంపై అజమాయిషీని సైన్యానికి అప్పగించారు.

అల్లరిమూక గారిఖానాలోని పోలీసు గస్తీ కేంద్రాన్ని, పోలీసు బజార్‌లోని ఒక రెండంతస్తుల భవనాన్ని, బారాబజార్‌లో ఒక పోలీసు శకటాన్ని ధ్వంసం చేసినట్టు పోలీసులు చెప్పారు.

ఈ సంఘటనను పురస్కరించుకుని షిల్లాంగ్ మునిసిపల్ ప్రాంతంలో నిన్న సాయంత్రం మూడు గంటలనుంచి నేటి ఉదయం పది గంటలవరకు కర్ఫ్యూ విధించబడింది.

144వ సెక్షన్‌ను కూడా ప్రవేశపెట్టారు.

ముఖ్యమైన ప్రాంతాలలో సైన్యాన్ని, ఉక్కుటోపీలు ధరించిన పోలీసులను కాపలా వుంచారు. ఇప్పుడు పరిస్థితి అదుపులో వున్నట్టు తెలుస్తున్నది.

అస్సాం ప్రభుత్వం గత రాత్రి ఒక ప్రకటనలో ఈ సంఘటనలపట్ల విచారాన్ని వెలిబుచ్చుతూ లాఠీఛార్జిలు, బాష్పవాయు ప్రయోగానికి అల్లరిమూక లొంగనందున ఆత్మరక్షణ కోసమై పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చినట్టు పేర్కొన్నది.

శాంతిని కాపాడడంలో తోడ్పడవలసిందని, నిషేధాజ్ఞలను పాటించవలసిందని ప్రభుత్వం ఈ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

పరిస్థితి కుదుటపడగానే నిషేధాజ్ఞలు సడలించ బడగలవని కూడా ఇది వివరించింది.

విజయవాడలో సత్యాగ్రహం

శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావుతో సహా 15 మంది

పోలీసు స్టేషన్‌కు తరలింపు

విజయవాడ, ఫిబ్రవరి 18—అదనపు భూమిశిస్తు నిరసన సత్యాగ్రహం సందర్భంలో నేడు ఇక్కడ తహసీల్దార్ కార్యాలయం ముందు శాసన సభ్యులు శ్రీ వెల్లంకి విశ్వేశ్వరరావు నాయకత్వాన 15 మంది సత్యాగ్రహం జరిపారు. వారిని పోలీసు స్టేషన్‌కు పోలీసులు తీసుకువెళ్ళారు.

మద్రాసులోని హిందుస్థాన్ టెలీ ప్రింటర్ ఫ్యాక్టరీలో త్వరలోనే హిందీ టెలీప్రింటర్లను ఉత్పత్తి చేయడం ప్రారంభం కాగలదు.

పార్లమెంటులో ఉపరాష్ట్రపతి ప్రసంగం

ఉభయ సభలలో చర్చకు శ్రీ నందా సమాధాన మిస్తారట

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—ఉపరాష్ట్రపతి సంగ్రహమై పార్లమెంటు ఉభయ సభలలో జరిగిన చర్చకు కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా సమాధాన మీయగలరని నిన్న తెలియవచ్చింది.

రాజ్యసభలో జరిగిన చర్చకు మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి సమాధాన మీయగలరని మొదట్లో భావించారు.

అయితే శ్రీ శాస్త్రి లోకసభలో జరిగే చర్చలో ఈరోజున, రాజ్యసభలో బుధవారం నాడు జోక్యం చేసుకుని ప్రసంగించగలరని తెలుస్తున్నది.

శ్రీ నందా లోకసభలో చర్చను ఈ నెల 19వ తేదీన, రాజ్యసభలో చర్చను 20 వ తేదీన ముగింపు చేయగలరని భావిస్తున్నారు.

ఇంటికి నిప్పు పెట్టగా 16 మంది దుర్మరణం

రాయచూర్ సమీపంలో దుండగుల చర్య

రాయచూర్, ఫిబ్రవరి 18—

ఇక్కడికి సుమారు 18 మైళ్ళ దూరంలో వున్న ఇదప్‌నూర్ గ్రామంలోని ఒక పోలీసు పటేల్ గృహంపై నిన్న ఒక పెద్ద గుంపు దాడిచేసి. దానికి నిప్పుపెట్టిన ఫలితంగా 16 మంది మరణించారు.

మరణించినవారిలో పోలీస్‌పటేల్, ఇద్దరు స్త్రీలు, నలుగురు పిల్లలు వున్నారు. ఆ పటేల్ పేరు ఇందువాసి హీరేగౌడ.

ఆఫీసుడ్యూటీపై హీరేగౌడ మొన్నరాత్రి ఇదప్‌నూర్‌లో బసచేశాడని నిన్న ఉదయం ఆయనలేచి జీప్‌లో బయలుదేరి వెళ్ళబోతుండగా ఎవరో కొందరు వ్యక్తులు ఆయనను పొడవడానికి సిద్ధంగా వున్నట్టువార్త వచ్చినదని, దానితో ఆయన భద్రతకోసం ఇంటిలోకి వెళ్ళిపోయాడని పోలీసులు తెలిపారు.

అప్పుడు దుండగులు ఆయింటిపై దాడి జరిపి యింటికి నిప్పుపెట్టారని కిరసనాయిలు తోను పెట్రోలుతోను వారు ఆ గృహాన్ని దగులబెట్టారని పోలీసులు అన్నారు.

ఆ సమయంలో ఇంటిలో 20 మంది వున్నారని వారిలో నలుగురు ఎలాగో తప్పించుకొనగా 16 మంది సజీవంగా దహనమైనట్టు చెప్పారు.

ఇందువాసి, ఇదప్‌నూర్ ప్రజలకు చిరకాలంగావున్న వివాదంవల్ల ఈదాడి జరిగినట్టు తెలుస్తున్నది.

మరణించిన వారిలో రాయచూర్‌లోని ప్రముఖ కాంగ్రెస్ వాది శ్రీ జి. నారాయణప్ప, శ్రీ చెన్న బసవయ్య, ఆయనతల్లి, ఇద్దరు పిల్లలుకూడా వున్నారు.

ఈ వార్త తెలియగానే ఒక రిజర్వు పోలీసు దళం అక్కడికి వెళ్ళింది.

ఆరుగురు బందిపోటు దొంగల కాల్చివేత

మధ్యప్రదేశ్‌లో

గ్వాలియర్, ఫిబ్రవరి 18 — హీరా సింగ్ దుబారు చెందిన ఆరుగురు బందిపోటు దొంగలను మస్సూరీ గ్రామం సమీపంలో పోలీసులు కాల్చివేసినట్టు నిన్న ఇక్కడకు సమాచారం చేరింది.

మస్సూరీ గ్రామం వద్దగత శనివారం పోలీసులు, పైదుబారు మధ్య కాల్పులు జరిగినవని, ఈ కాల్పులలో ఆరుగురు బందిపోట్లు మరణించారని పైసమాచారం తెలుపుతున్నది.

బందిపోటని ఆరోపించబడిన భుజబల సింగ్‌ను పోలీసులు అరెస్టుచేసి, బందిపోటు దుంతా అనుహరించుదుపోయిన కైలాస్ గడరియా అనే వ్యక్తిని రక్షించారు.

మరణించిన బందిపోటు దొంగలు నవాబ్ సింగ్, రఘునాథ్‌సింగ్, లాల్‌బహదూర్, లక్ష్మణ్‌సింగ్, భోటా, హ్యూలీఖ్యాలీ.

రఘునాథ్‌సింగ్ అనే బందిపోటును పట్టుకున్న వారికి 500 రూపాయల బహుమతి ఇవ్వగలమని ప్రభుత్వం లోగడ ప్రకటించినదు.

బందిపోటు దుంతావద్ద గల అయువాలను, చుందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనపరచుకున్నారు.

పశ్చిమ బెంగాల్‌లో గూఢచారి దళాలు

24 వ తేదీన చర్చ

కలకత్తా, ఫిబ్రవరి 18—కలకత్తాలోను, పశ్చిమ బెంగాల్‌లోని ఇతర ప్రాంతాలలోను పాకిస్తాని గూఢచారి దళాలున్నవన్న ఆరోపణను గురించి పశ్చిమబెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఈ నెల 24వ తేదీన చర్చ జరుగగలదని చైర్మన్ డాక్టర్ ఎస్. కె. ఘటర్జీ నిన్న ప్రకటించారు.

ప్రభుత్వ శాఖల సమావేశాలు

ఎక్కువసార్లు జరపడం సముచితం కాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హితవు

ఖైదీలపట్ల సానుభూతితో వ్యవహరించాలని జైళ్ళ అధికారుల సమావేశంలో ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఫిబ్రవరి 18—

ప్రభుత్వ శాఖలవారు ఎక్కువసార్లు సమావేశాలు జరపడం సముచితం కాదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధికారులకు సలహా ఇచ్చారు.

నేడిక్కడ జరిగిన జైలు అధికారుల సమావేశానికి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించిన సందర్భంలో మాట్లాడుతూ పై విధంగా చెప్పారు. ఈ సమావేశం మూడు రోజులపాటు జరుగుతుంది.

ఇటీవల కొద్ది మాసాలలోను అనేక ప్రభుత్వ శాఖల వారు తరచు సమావేశాలు జరిపారని, అభ్యుదయపు ఇటువంటి సమావేశాలు జరపడం సముచితమైనప్పటికీ మరొక సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి ముందు వెనుక జరిపిన సమావేశం ఫలితాలను అంచనా వేసుకొనవలసియున్నదని శ్రీ రెడ్డి సూచించారు.

ఈ ఏడాదిలో సమావేశం జరిపి, దాని ఫలితాలను వచ్చే ఏడాదిలో అంచనా వేసుకొనాలని ఆయన సలహా ఇచ్చారు.

జైళ్ళ అధికారులు ఖైదీలపట్ల సానుభూతితో వ్యవహరించాలని, వారు గౌరవనీయులైన పౌరులుగా జీవించాలని ఉద్బోధించాలని చెప్పారు.

నేరస్థుడు నేరాన్ని ఎందుకు చేశాడన్న సమస్యపైగాక నేరస్థుని ఏ విధంగా దాగు పరచాలన్న విషయమై జైలు అధికారులు పరిశీలించాలని, నేరాన్ని గురించి పరిశోధించవలసిన మనస్తత్వ శాస్త్రజ్ఞులని శ్రీ రెడ్డి వాక్రుచ్చారు.

కొంతమంది దారిద్ర్యం కారణంగాను, మరికొంతమంది సంపన్నులైనప్పటికీ వారి కున్న సహజగుణాల రీత్యాను నేరాలుచేయడం సంభవిస్తుందని, కాని కిరాయి మనుషులు చేసే నేరాలుమాత్రం సహించరానివనిముఖ్యమంత్రి చెప్పారు.

రాజస్థాన్‌వంటి ఇతర రాష్ట్రాలలో జైళ్ళ నిబం

కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం సమావేశం నిరవధికంగా వాయిదా

న్యూయార్క్, ఫిబ్రవరి 17—

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో విజ్ఞప్తిని పురస్కరించుకొని భద్రతాసంఘంలో కాశ్మీర్‌పై చర్చ నేడు కాల నిర్ణయం లేకుండా వాయిదా పడింది.

తమ ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి తమకు కొంత వ్యవధి కావాలని శ్రీ భుట్టో కోరారు. తాను ఈ రాత్రికే కరాచీ వెళ్ళనున్నటు కూడా ఆయన చెప్పారు.

ఈ రోజు భద్రతాసంఘం సమావేశం 20 నిమిషాలపాటు జరిగింది.

కాశ్మీర్ వివాద పరిష్కారంలో అభివృద్ధి సాధనకు ఈ సమావేశంలో జరిగిన కృషిపట్ల శ్రీ భుట్టో తన హర్షాన్ని వెలిబుచ్చారు.

సమితి ప్రణాళికను అనుసరించి జరిగిన ఈ కృషికి పాకిస్తాన్ కృతజ్ఞత తెలియజేస్తున్నదని ఆయన అన్నారు.

వివాద పరిష్కారానికి ఒక పథకాన్ని రూపొందించడానికి యత్నించిన 'సభ్యులకు పాకిస్తాన్ కృతజ్ఞత తెలియజేస్తున్నదని చెబుతూ, ఆ ప్రయత్నాలు మరొకసారి "నిరోధించ"బడినందుకు శ్రీ భుట్టో తన విచారాన్ని వెలిబుచ్చారు.

భద్రతాసంఘం సమావేశంలో సభ్యులు చేసిన సూచనలపై తన ప్రభుత్వం అభిప్రాయాలు తెలుసుకొనే నిమిత్తం సమావేశాన్ని వాయిదా వేయవలసిందిగా గత శుక్రవారం నాడు తాను కోరానని ఆయన అన్నారు. ఈ సూచనలపై పాకిస్తాన్ వైఖరిని తెలుసుకొనడానికి వీలుగా ఈ చర్చను "కొద్దిరోజులు" వాయిదా వేయాలని తిరిగి తాను ఇప్పుడు కోరానని ఆయన అన్నారు.

కాశ్మీర్ సమస్య పాకిస్తాన్ ప్రభుత్వానికీ, ప్రజలకు అతిప్రధానమై సమస్య అని ఆయన అన్నారు. ఇది శాంతియుతంగా పరిష్కారం కావడం అవసరమే కాక, ప్రపంచానికి శ్రేయస్కరమని కూడా ఆయన చెప్పారు.

"నా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపుకొనడానికి వీలుగా కొద్దికాలం పాటు వాయిదా వేయవలసిందని నేను కోరుతున్నాను" అని భుట్టో అన్నారు.

శ్రీ చాగ్లా ప్రసంగం

భద్రతాసంఘం సభ్యు లందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం తీసుకొని రావడానికి అధ్యక్షుడు బెర్నార్డ్స్ చేసిన కృషికి భారత ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఎం. సి. చాగ్లా హర్షం వెలిబుచ్చారు.

అయితే ఈ ప్రయత్నాలు విఫలమైనవని చెప్పడానికి తాను చాలా విచారిస్తున్నానని ఆయన అన్నారు.

శ్రీ చాగ్లా ఇంకా ఇలా అన్నారు.

"పాకిస్తాన్ ప్రతినిధి ఈ ప్రయత్నాలు నిరోధించబడినవని అన్నారు. వీటిని ఏవైపు నుంచి నిరోధించింది గౌరవనీయులైన సభ్యులకు తెలుసు.

"పాకిస్తాన్ వెళ్ళి సంప్రతింపులు జరిపి తిరిగి రావడానికి కొంత వ్యవధి కావాలని, అప్పటి వరకు చర్చను వాయిదా వేయాలని శ్రీ భుట్టో కోరారు. ఇదినాకు అనుకూలంగా లేదు, అది పౌరుల్యానికి సంబంధించిన సమస్యగా భావించిన పక్షంలో ఉభయ పక్షాల సౌకర్యాలను పరిశీలించాలి.

"ఇవాళే, రేపు, ఎల్లుండి ఇక్కడ వుండి ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి నేను సిద్ధంగా వున్నాను."

భద్రతాసంఘం అధ్యక్షుడు బెర్నార్డెస్ ప్రసంగిస్తూ నిర్ణీత వ్యవధి" మేరకు ఈ చర్చలను వాయిదా వేయవలసిందిగా పాకిస్తాన్ ప్రతినిధి కోరారని తాను భావిస్తున్నానని అన్నారు. నియమావళి ప్రకారం భద్రతా సంఘంలో సభ్యత్వం లేని దేశం ఒక తీర్మానాన్ని లేదా ప్రతిపాదనను సమర్పించవచ్చు కాని అది సభ్య దేశం అభ్యర్థన పై మాత్రమే జరగవలసి వుంటుందని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్ ప్రతినిధి డాక్టర్ ఫెడరెంకో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పాకిస్తాన్ సూచనకు అభ్యంతరం వుండబోదు. అయితే భారత ప్రతినిధి వర్గం విషయంలో ఎట్టి అభ్యంతరాలు వుంటరాదు.

"ఏమైనప్పటికీ ఉభయ పక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొనడం అవసరం."

తర్వాత మొరాకో ప్రతినిధి అహమ్మద్ చెహిమా ప్రసంగిస్తూ భద్రతాసంఘం వాయిదాకు తాను లాంఛన ప్రాయంగా ఒక తీర్మానం ప్రతిపాదించాలని కోరుతున్నానని అన్నారు. ఈ సమావేశాన్ని వాయిదా వేయవలసిన బాధ్యత అధ్యక్షుని దేనని, అది భద్రతా సంఘం అజెండాలో అలాగే వుంటుందని. వచ్చే సమావేశానికి కొత్త తేదీని నిర్ణయించే నిమిత్తం సభ్యులతోను, సమస్యకు సంబంధించిన దేశాలతోను సంప్రతింపులు జరుగుతాయని ఆయన అన్నారు.

తర్వాత భద్రతాసంఘం అధ్యక్షుడు బెర్నార్డెస్ ప్రసంగిస్తూ కాశ్మీర్ సమస్య భద్రతాసంఘం అజెండాలో వుంటుందని, ఏ సభ్యుడయినా కోరిన పక్షంలో భద్రతా సంఘం తిరిగి సమావేశం కాగలదని చెప్పారు.

చర్చను వాయిదా వేయాలని పాకిస్తాన్ కోరడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించినదని శ్రీ చాగ్లా చెప్పారు.

ఆయన మరికొంత ఇలా అన్నారు:

"పాకిస్తాన్ చేసిన ఫిర్యాదును ఒకస్థాయి పరిశీలించండి. కాశ్మీర్‌లో తీవ్ర సంక్షోభిత పరిస్థితి ఏర్పడినదని, అందువల్ల సత్వరమే ఈ విషయాన్ని భద్రతాసంఘం దృష్టికి తీసుకొని రావలసిన అవసరం వున్నదని వాదిస్తూ పాకిస్తాన్ మమ్ము ఇండియానుంచి రప్పించింది. ఇప్పుడా తీవ్ర పరిస్థితి ఏమయింది? మేము ఇక్కడ మూడు వారాల పాటు వున్నాము. భద్రతాసంఘంలోని ప్రతి సభ్యుడు కాశ్మీర్ సమస్యపై తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. చర్చ ముగిసింది.

"గత శుక్రవారంనాడు మరొక గంటపాటు కూర్చొని సమస్యను పరిశీలించడమని గౌరవనీయుడైన పాక్ ప్రతినిధికి సూచించాము. అయితే సోమవారం ఉదయం తన ప్రభుత్వం నుంచి ఆదేశాలు పొందవలసివున్నదని ఆయన చెప్పారు.

"ఆ ఆదేశాలు పొందడం అంత దుర్లభమా? పాకిస్తాన్ వీలునుబట్టి భారత ప్రతినిధివర్గం ఇక్కడ వేచివుండాలా?

"ఉచితానుచితాలను భద్రతా సంఘం అధ్యక్షులే నిర్ణయించవలసి వున్నప్పటికీ, ప్రస్తుతం ఇండియా పట్ల పాకిస్తాన్ అనుసరిస్తున్న వైఖరికి అడ్డూ తెలిపేహక్కు మాకు వున్నది."

శ్రీ ఎం. సి. చాగ్లా ఇండియా పయనం

న్యూయార్క్, ఫిబ్రవరి 17 —భారత విద్యా మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నేటి రాత్రి బి. ఒ. ఎ. సి. విమానంలో ఇక్కడ నుంచి లండన్ పయనమై వెళ్లారు.

ఆయన బుధవారం నాడు ఉదయం లండన్ నుంచి బొంబాయి చేరగలరని భావించబడుతున్నది.

లోకసభలో ప్రశ్నలు

ప్రధాని కూర్చుని సమాధాన మివ్వాలని పెక్కుమంది సభ్యుల సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—శ్రీ నెహ్రూ తన స్థానంలో నుంచి లేవకుండా కూర్చునే ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి అనుమతించాలన్న సూచన నేడు తిరిగి లోకసభలో ప్రస్తావనకు వచ్చింది కాని, ప్రధాని ఈ సూచనను మర్యాదగా త్రోసిపుచ్చారు.

సభా కార్యక్రమాలు ప్రారంభం కావడానికి కొన్ని నిమిషాలు ముందుగా ప్రధాని నెహ్రూ పార్లమెంటరీ ఫైల్ చేతిలో పట్టుకొని లోకసభలో ప్రవేశించారు.

ప్రధాని నెహ్రూ నేడు విదేశాంగ వ్యవహారాల శాఖకు చెందిన అంశాలపై పెక్కు ప్రశ్నలకు నిలబడే సమాధాన మిచ్చారు.

ప్రధాని నెహ్రూ కూర్చుని సమాధాన మివ్వడానికి అనుమతించాలని శ్రీ హేమ్ బారువా (పి, ఎస్, పి) సూచించారు.

"నేను మీరు చాలా కృతజ్ఞుడ్నీ. నాకు కూర్చోవాలని వుంటే తప్పక అ విధంగా చేయగలను" అని శ్రీ నెహ్రూ బదులు పలికారు.

స్పీకర్ హుకుం సింగ్ కూడా ఇదేవిధంగా ప్రధాని నెహ్రూకు విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నలకు కూర్చొని సమాధాన మివ్వడానికి ప్రధాన మంత్రికి సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పార్లమెంటు సభ్యులు, ప్రజలు పెక్కుమంది తనకు లేఖలు వ్రాశారని అయన వెల్లడించారు.

శ్రీ మహావీర్‌త్యాగి (కాంగ్రెస్) మాట్లాడుతూ సభవారి కోర్కెను ప్రధాన మంత్రి ఎందుకు మన్నించడం లేదని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ దానికి సమాధానమిస్తూ అప్పుడపుడు నిలబడడం తనకు మంచిదని, అయితే తాను కూర్చోవాలనుకొన్నపుడు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొనగలనని చెప్పారు.

న్యూయార్క్ కొటేషన్

న్యూయార్క్, ఫిబ్రవరి 17—

ఓపెనింగ్	34.35
క్లోజింగ్	34.33

నెల్లూరు జిల్లా కోవూరు సమితి గండవరంలో నిర్వహించిన మేలా సందర్భంలో జరిగిన సభలో రాష్ట్ర ప్రణాళిక శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగించినప్పటి చిత్రం. ఎడమ వైపున వున్నవారు సమితి అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి

పార్లమెంటుముందు రైల్వే ఉద్యోగుల ప్రదర్శన

కరువుభత్యం పెంచాలని అభ్యర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18—రైల్వే ఉద్యోగులు ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన తాత్కాలిక సహాయానికి నిరసనగాను, కరువు భత్యాన్ని పెంచవలసిందని కోరుతూను, అఖిలభారత రైల్వేమెన్ ఫెడరేషన్‌కు చెందిన సుమారు రెండువేలమంది ఉద్యోగులు నిన్న పార్లమెంటు ఎదుట ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనలు తొలుత నగర వీధులలో ఊరేగింపు జరిపారు. శ్రీ నాథ్ పాయ్, శ్రీ పీటర్ ఆల్వారిస్, శ్రీ ప్రియగుప్తా ప్రభృతులు ప్రదర్శనలు జరిపిన సమావేశంలో ప్రసంగిస్తూ, ఉద్యోగుల సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించగలమని హామీ ఇచ్చారు.

రైల్వే ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు రైల్వే మంత్రి శ్రీ హెచ్. సి. దాసప్పను కలుసుకుని మెమొరాండం సమర్పించారు.

పవిత్రకేశం కేసులో మూడవ వ్యక్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18 — శ్రీనగర్‌లో హరత్‌బల్ మసీదునుంచి పవిత్ర కేశం అపహరణ సందర్భంలో అరెస్టయిన వారిలో మూడవ వ్యక్తి పేరు మొదట్లో పేర్కొన్నట్టు ఘులాం మహమ్మద్ భట్ కాదని, ఆ వ్యక్తి పేరు కాదిర్‌భట్ అని హోం వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ హజర్నవిస్ నిన్న పార్లమెంటు ఉభయ సభలలోను తెలిపారు.

రాజ్యసభలో కొందరు ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ, పొరపాటువల్ల ఆ పేరును తప్పుగా పేర్కొనడం జరిగిందన్నారు.

అయిదుగురు బాలికల దుర్మరణం

కరాచీ, ఫిబ్రవరి 18 — హైదరాబాద్ (సింధ్) జిల్లాలోని మీర్పత్ గ్రామంలో గత శనివారంనాడు జరిగిన అగ్నిప్రమాదంలో ఒక రైతు కుమార్తెలు అయిదుగురు దుర్మరణం పాలయ్యారు.

వారున్న ఇంటికి ప్రమాద వశాత్తు నిప్పంటుకొన్నది. నీళ్ళకోసం బయటకు వెళ్ళిన తల్లిమాత్రం ప్రమాదానికి లోనుకాలేదు.

శ్రీ ఎం. ఎ. అబ్బాసీ

హైదరాబాద్, ఫిబ్రవరి 18— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీఎం. ఎ. అబ్బాసీని, శ్రీ టి. ఎస్. సంతానం స్థానంలో ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సభ్యుడుగా నియమించారు.

అంతకుముందు శ్రీమతి లక్ష్మీమీనన్ ఒక ప్రశ్నకు బదులు చెబుతూ గత డిసెంబర్ 31వ తేదీన పాక్ అక్రమిత కాశ్మీర్‌నుంచి కొంత మంది పౌరులు కాంగ్రీలో ఒక బట్టల దుకాణం దోపిడీ చేశారని తెలియజేశారు.

మిగ్ విమానాల ఫ్యాక్టరీల నిర్మాణం

లోకసభలో మంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—"మిగ్" విమానాల ఉత్పత్తి కర్మాగారాలు సోవియెట్ సహాయంలో జాప్యం జరుగుతున్నదని తాను భావించడం లేదని ఆయుధోత్పత్తి శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోకసభలో చెప్పారు.

ఇంజన్‌లను తయారు చేసే నాసిక్ ఫ్యాక్టరీ వద్ద సివిల్ పని ప్రారంభ మైనదని అయన శ్రీ నాథ్‌పాయ్ ప్రశ్నకు బదులు చెప్పారు.

ఇంజన్ ఫ్యాక్టరీ నివేదికను పునఃపరిశీలించవలసి వున్నదని అయన అన్నారు. హైదరాబాద్ వద్ద ఎలక్ట్రానిక్ భాగాల ఉత్పత్తి ఫ్యాక్టరీ నివేదిక ఇటీవలనే ప్రభుత్వానికి చేరిందని అయన చెప్పారు.

సూపర్ సానిక్ విమానాల ఉత్పత్తి విషయమే ఏ దేశంతోను సంభాషణలు జరపలేదని శ్రీ రఘురామయ్య అన్నారు.

"మిగ్" విమానాల మొత్తం ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభమయ్యేదీ చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

"నేరస్థులలో హృదయ పరివర్తనం తీసుకురావాలి"

హైదరాబాద్ సభలో గవర్నర్ శ్రీనగేష్ వివరణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — సమాజం ఒక వ్యక్తి వంటిదని, వ్యక్తి తన చర్యల ద్వారా తన ఆత్మపు క్షోభ తెచ్చుకునేదే నేరమన్న భావం పైనే నేరాల సంఖ్య తగ్గడం లేక నేరనిరోధ కార్యక్రమం అధారపడి వుంటుందని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీనగేష్ నే డిక్కడ చెప్పారు.

నేరస్థులు నైరాశ్యంలో ఆత్మనిందకు పాల్పడేటట్టు మనం చేయరాదని అయన అన్నారు.

రాష్ట్ర జైల్ ఆఫీసర్ల మహాసభకు గవర్నర్ ప్రారంభోత్సవం చేస్తూ, నేరాలనుచేసిన వారిలో పెక్కుమందికి అవగాహన మానవతా వైఖరి ద్వారా ఆత్మ గౌరవంగల, ప్రయోజనకరమైన పౌరులుగా రూపొందిన జనగం రన్నది అందరు అంగీకరించే సూత్రమని తెలిపారు.

కొన్ని కారణాలవల్ల దోషులుగా రూపొందే పిల్లల విషయంలో వారిలో పరివర్తనం తీసుకు వచ్చే విధానం అవలంబించాలని అయన సూచించారు.

జైలుకు వచ్చిన పిల్లలు వారు జైలు వదలి వెళ్ళినపుడు తమ జీవితాన్ని ప్రయోజనవంతం, విజయవంతం చేయడానికి జైళ్ల అధికారులు తగు మార్గాలు కనుగొనాలని అయన చెప్పారు.

అదనపు భూమి శిస్తుకు నిరసన

తెలంగాణాలో మొత్తం 1439 మంది సత్యాగ్రహంలో పాల్గొన్నట్టు వెల్లడి

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

హైదరాబాద్, ఫిబ్రవరి 18 —అదనపు భూమి శిస్తుకు నిరసనగా తెలంగాణాలో మొత్తం 1439 మంది సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్నారని అఖిల పక్ష కార్యాచరణ సంఘం నే డిక్కడ ప్రకటించింది.

తెలంగాణాలోని ఎనిమిది జిల్లాలలోను 32 కేంద్రాలలో ఈ సత్యాగ్రహం కొనసాగుతున్నదని అఖిలపక్ష కార్యాచరణ సంఘానికి చేరిన సమాచారం తెలుపుతున్నది.

వీరిలో 116 మంది సత్యాగ్రహులను పోలీసులు తమ స్వాధీనంలోకి తీసుకున్నారని, మెదక్‌లో తాలూకా ఆఫీసుముందు సత్యాగ్రహం జరిపిన వారిపై పోలీసులు లాఠీఛార్జి, బాష్పవాయు ప్రయోగం జరిపారని ఈ సంఘం వారు ఆరోపించారు.

మెదక్ మునిసిపల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ శ్రీమతి మునెమ్మ 19 మంది సత్యాగ్రహులు గల బృందానికి నాయకత్వం వహించారని, వీరిలో పదిమంది స్త్రీలు కూడా కలరని తెలియజేశారు.

ఈ సత్యాగ్రహులు తాలూకా ఆఫీసువద్దకు రాగానే పెద్ద సంఖ్యలోగల జన సమూహం వీరిలో కలసి అదనపు శిస్తుకు నిరసనగా నినాదాలు చేశారని, ప్రదర్శనలు తిరిగి వెళ్ళిపోవడానికి నిరాకరించిన సందర్భంలో పోలీసులు లాఠీచార్జి బాష్పవాయువు, ప్రయోగం జరిపారని ఈ సంఘం ఆరోపించింది.

నేడు జరిగిన సత్యాగ్రహం వివరాలను ఈ క్రింది విధంగా ప్రకటించారు:

నల్లగొండ జిల్లా: ఏడు కేంద్రాలలో 425 మంది సత్యాగ్రహం చేశారు. వీరిలో ఎనిమిదిమందిని అరెస్టు చేశారు.

వరంగల్లు: అయిదు కేంద్రాలలో 185 మంది సత్యాగ్రహం చేయగా, 36 మందిని అరెస్టు చేశారు.

ఖమ్మం జిల్లా: అయిదు కేంద్రాలలో 225 మంది సత్యాగ్రహం చేశారు.

కరీంనగర్ జిల్లాలో అయిదు కేంద్రాలలో 285 మంది, మెదక్‌లో 242 మంది, నిజామాబాద్‌లో 25 మంది, ఆదిలాబాద్‌లో 20 మంది, మహబూబ్‌నగర్‌లో 32 మంది సత్యాగ్రహం చేశారు.

భువనగిరిలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి 64 మంది సత్యాగ్రహులుగాం జట్టుకు నాయకత్వం వహించినట్టు ప్రకటించారు.

ప్రభుత్వం ప్రకటన

హైదరాబాద్, ఫిబ్రవరి 18—అదనపు భూమి శిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం నిన్న రాష్ట్రంలోని 18 జిల్లాలలో 87 కేంద్రాలలో జరిగినట్టు నేటి సాయంకాలం ప్రభుత్వం విడుదల చేసిన పత్రికా ప్రకటన వల్ల తెలుస్తున్నది.

రెవిన్యూ ఆఫీసులలోని ప్రభుత్వ నిల్వలికి అటంకం కలిగించే సత్యాగ్రహులను నిర్బంధంలోకి తీసుకొని తర్వాత విడుదల చేస్తున్నట్టు ఈ ప్రకటన వివరించింది.

అగ్ని ప్రమాదంలో ఒకని మృతి

గుంతకల్లువద్ద దుస్సంఘటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18-గుంతకల్‌లో గత ఆదివారంనాడు జరిగిన ఒక అగ్నిప్రమాదంలో ఒకరు మరణించారని, మరొకనికి తీవ్ర గాయాలు తగిలినవని నే డిక్కడకు వార్తలు చేరాయి.

ఈ అగ్ని ప్రమాదంలో మొత్తం 11 ఇళ్ళు కాలిపోయినవని, పదిమేల రూపాయల మేరకు నష్టం సంభవించి వుంటుందని ఇక్కడకు వార్త చేరింది.

సమీపంలో రైలు ఇంజన్‌నుంచి ఒక రవ్వ పడిన ఫలితంగా ఈ ప్రమాదం జరిగిందని ఇక్కడకు వర్తమానం చేరింది.

కేరళ అసెంబ్లీలో ఆహార మంత్రి శ్రీ ఇ. పి. పౌలోస్ ఫిబ్రవరి 18వ తేదీన ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, పెలుపలి ప్రాంతాలనుంచి రాష్ట్రానికి ఏటా మొత్తం 9.62 లక్షలటన్నుల బియ్యం సరఫరా అవుతున్నదని బియ్యం సరఫరా అవుతున్నదని చెప్పారని తిరువేంద్రం వార్త.

సైప్రస్ సంక్షోభంపై భద్రతా సంఘంలో చర్చల ప్రారంభం

న్యూయార్క్, ఫిబ్రవరి 18—

సైప్రస్ సంక్షోభాన్ని గురించి చర్చించడానికి ఐక్యరాజ్య సమితి భద్రతాసంఘం భారతీయ కాలమానంప్రకారం నిన్న తెల్లవారుఝామున 1.52 గంటలకు సమావేశమైనది.

బ్రిటన్, సైప్రస్‌ల అభ్యర్థనపై ఈ సమావేశం ఏర్పాటయినది.

సైప్రస్ తమ భూభాగంపై దురాక్రమణ చేసినదని టర్కీ గత డిసెంబర్‌లో ఆరోపణలు చేసిన తర్వాత సమస్యను పరిశీలించడానికి భద్రతాసంఘం సమావేశం కావడం ఇదే మొదటిసారి.

కొలనిసేవు దర్పులు జరిపిన తర్వాత ఎట్టి నిర్ణయం తీసుకొనకుండానే సమావేశం వాయిదా పడింది.

మొన్న రాత్రి న్యూయార్క్ పత్రికా సైప్రస్ విదేశాంగ మంత్రి శ్రీ క్లీరిడూస్ హడా సమావేశంలో పాల్గొన్నారు.

భద్రతాసంఘం సమావేశం ప్రారంభమైన కొలది సేపటికి నార్వే ప్రతినిధి శ్రీ సిల్వర్డ్ నెల్సన్ సమావేశాన్ని వాయిదా వేయాలని లాంఛనప్రాయంగా ప్రతిపాదించారు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పలేదు.

భద్రతాసంఘం మొదటి రోజునే సైప్రస్ సమస్యను కూలంకషంగా చర్చించగలదని ఆశించిన వారందరికి నార్వే ప్రతినిధి ప్రకటన అప్రత్యాశను కలిగించింది.

"సైప్రస్ విభజనను మేము కోరడం లేదు": బ్రిటిష్ ప్రధాని ప్రకటన

లండన్, ఫిబ్రవరి 18—సైప్రస్‌ను విభజించాలన్న ఉద్దేశం తనకు లేదని బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథనీ ఈడెన్ నిన్న రాత్రి టెలివిజన్‌లో మాట్లాడుతూ ప్రకటించారు.

విభజన ప్రతిపాదన అన్నిటికంటే చెడ్డదని అయన పేర్కొన్నారు.

* * *

నికోసియా, ఫిబ్రవరి 18—వాయవ్య సైప్రస్‌లోని పోలిస్ పట్టణానికి సూచనమంటి బ్రిటిష్ పారాట్రూప్ సైనికులను తరలించామనీ, గ్రీక్ సైప్రియాట్ జాతీయులు 700 మంది టర్కిష్ సైప్రియాట్ జాతీయులను నిర్బంధించడమే దీనికి కారణమని బ్రిటిష్ సైనిక ప్రతినిధి నిన్న ఇక్కడ తెలియజేశారు.

సమితి పరిశీలకుడు లెఫ్టినెంట్ జనరల్ ప్రేమ్‌సింగ్ జ్యాసీ కూడా హెలికాప్టర్‌లో అక్కడకు వెళ్లారు.

పోలిస్‌లో గత వారం రోజులుగా ఉద్రిక్త పరిస్థితి నెలకొని వున్నది.

టర్కీ హెచ్చరిక

ఏథెన్స్, ఫిబ్రవరి 18—తమ గగన పరిధి అతిక్రమించిన ఏదేని విమానాలను కూల్చివేయవలసిందిగా సాయుధ దళాలను ఆదేశించామని టర్కీ నేడు పొరుగు దేశాలకు హెచ్చరించింది.

హైదరాబాద్‌లో ఉర్దూభాషా మహాసభ

మార్చి 7వ తేదీన ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 18 [illegible] మార్చి ఏడవ తేదీన ఇక్కడ [illegible] మహాసభ ఏర్పాటు చేయబడుతున్నది.

ఇక్కడి [illegible] సంస్థ వారు ఈ సభను ఏర్పాటు చేస్తున్నారు.

ఉర్దూ భాష మాట్లాడుతున్నవారి సమస్యలు ఉర్దూ భాషాభివృద్ధికి సంబంధించిన సమస్యలు ఈ మహాసభలో చర్చిస్తారు.

రెండు రోజులపాటు జరిగే మహాసభలు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ విశ్వనాథం ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రసిద్ధ కవులు, రచయితలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు మహాసభకు హాజరుకానున్నారని తెలియజేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ బనారసీలాల్ గుప్తా (హైదరాబాద్ చేయర్) నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, మహాసభలలో అన్ని స్థాయిలలోను గల ఉర్దూభాష మాట్లాడే ఉద్యోగులకు ప్రభుత్వం కొనసాగించిన వాగ్దానాలను అమలుజరిపే విషయంలో తీసుకొనవలసిన చర్యలను గురించి ఈ మహాసభ చర్చించగలదని చెప్పారు.

ఉర్దూభాష మాట్లాడుతున్న వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం చేయబడుతూ కొనియాడబడుతున్నదని, కాని విద్యా రంగంలో ఉద్యోగాల విషయంలో, ప్రభుత్వ విధానాలను అమలుజరపడంలో కొన్ని చిక్కులు ఎదురవుతున్నవని శ్రీ గుప్తా తెలియజేశారు.

చైనా, పాకిస్తాన్ విమానాలచే గగన పరిధి అతిక్రమణ

గత డిసెంబర్ 21 నుంచి నాలుగు సార్లు జరిగినట్టు శ్రీ చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 17—గత డిసెంబర్ 21 నుంచి ఇప్పటివరకు చైనా, పాకిస్తాన్ విమానాలు నాలుగు సార్లు గగన పరిధిని అతిక్రమించినట్టు ప్రభుత్వానికి సమాచారం అందినదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు.

శ్రీ యశపాల్‌సింగ్, తదితరులు లేవనెత్తిన ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ పాకిస్తాన్ విమానాలు మూడు సార్లు, చైనీస్ విమానాలు ఒక సారి మన గగన పరిధిని అతిక్రమించినవని అయన విలేకరులకు తెలియజేశారు.

ఈ ఉల్లంఘనలను ఇండియా ఆక్షేపించినట్టు తెలియజేసినట్టు కూడా [illegible] మంత్రి వెల్లడించారు.

ఉస్మానియా యూనివర్సిటీ రీడర్‌కు పి. హెచ్. డి. డిగ్రీ

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్, కామర్స్ కాలేజిలో సంస్కృత శాఖలో రీడర్‌గా పని చేస్తున్న శ్రీ బొమ్మకంటి రామలింగశాస్త్రి దండి రచించిన దశకుమార చరిత్రపై థీసిస్ సమర్పించినందుకు యూనివర్సిటీ వారు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని ప్రదానం చేశారు.

శ్రీశైలం క్షేత్ర మహిమ

డాక్యుమెంటరీ చిత్రం

మద్రాసు, ఫిబ్రవరి 18—డాక్యుమెంటరీ చిత్ర నిర్మాతలు ఎస్. కళ్యాణరావు అండ్ కంపెనీ (మద్రాసు) వారు తమ ఏదవ డాక్యుమెంటరీ చిత్రం "శ్రీశైల క్షేత్ర మహిమ"ను కర్నూలు జిల్లా నల్లమల కొండపై మహాశివరాత్రి సందర్భంలో ఇటీవల చిత్రీకరించారు.

శ్రీరాముని వనవాసం సందర్భంలో సీతాదేవి శివలింగాన్ని ప్రతిష్ఠించిన సన్నివేశం, శ్రీకృష్ణదేవరాయచే నిర్మింపబడిన రాజగోపురం. శివాజీకి భ్రమరాంబ ప్రత్యక్షమైన సన్నివేశం మొదలైన వాటిని ఇందులో చిత్రీకరించారు.

ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు (శ్రీ) నురటి దుర్గారావు, ఛాయాగ్రహణం శ్రీ విజయరంగం (భరణి స్టుడియో)

గుజరాత్ అసెంబ్లీ ఉపఎన్నికలో పి.ఎస్.పి. అభ్యర్థి గెలుపు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 17—గుజరాత్ అసెంబ్లీకి అమరేలి నియోజకవర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో ప్రజాసోషలిస్టు పార్టీ అభ్యర్థి శ్రీ నార్దే అంకర్ పాకారి గెలుపొందారు. ఆయనకు కాంగ్రెస్ అభ్యర్థి కంటె 928 ఓట్లు ఎక్కువ వచ్చాయి.

గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ జీవరాజ్ మెహతాను బ్రిటన్‌లో హైకమిషనర్‌గా నియమించిన ఫలితంగా ఈ ఉప ఎన్నిక జరిగింది.

ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన మరి ముగ్గురు అభ్యర్థులు డిపాజిట్‌లుకోల్పోయారు.

ఈ నియోజకవర్గంలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం ఇదే ప్రథమం. గతంలో జరిగిన ఎన్నికలన్నింటిలోను డాక్టర్ జీవరాజ్ మెహతా గెలుపొందారు.

బీహార్ అసెంబ్లీ నుంచి రాజ్యసభకు శ్రీ మిశ్రా ఎన్నిక

పాట్నా, ఫిబ్రవరి 17—కేంద్ర రాష్ట్ర శాఖ మాజీ ఉపమంత్రి శ్రీ లలిత్ నారాయణ్ మిశ్రా బీహార్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ప్రకటించారు.

దాగల్పూర్ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ రాజీనామా చేయడంవల్ల ఈ ఖాళీ ఏర్పడింది.

హైదరాబాద్, ఫిబ్రవరి 18 — [illegible] నగర్ జిల్లాలోని బతకపల్లి గ్రామంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పోలీసు దళాన్ని ఫిబ్రవరి 15 నుంచి మరి ఆరు నెలల పాటు పొడిగించవలసిందిగా ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

కర్నూలు జిల్లా బంగనపల్లి సర్కిల్ పోలీసు స్టేషన్‌కు మరి ఒక హెడ్ కానిస్టేబుల్‌ను ఆరుగురు పోలీసు కానిస్టేబిల్స్‌ను అదనంగా ప్రభుత్వం మంజూరు చేసింది.

పెత్తందారు

"డ్రా అయిన దెబ్బలాట"

పల్లెలు : బస్తీలు

ఖిధిర : ఖమ్మం జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహమ్మద్ గౌస్ అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కుష్ఠు నివారణ దినోత్సవం జరిగింది. శ్రీయుతులు డి. వెంకయ్య, మిర్యాల నారాయణగుప్త, కె. విశ్వనాథంగుప్త ప్రసంగించారు. ఇక్కడ కుష్ఠు ఆసుపత్రి భవనం నిర్మిస్తే తాను రెండు ఎకరాల భూమి విరాళ మిస్తానని శ్రీ మిర్యాల నారాయణగుప్త చెప్పారు. శ్రీ బి. నారదజనింగ్ వందన సమర్పణ చేశారు.

బందరు : స్థానిక యినగుమళేటోళ్ళ పోలీసు కుటుంబముల సహాయార్థం పోలీసు సంక్షేమ నిధినుంచి కుట్టుపని శిక్షణ కేంద్రానికి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ మహమ్మద్ నబీబ్ హుస్సేన్ ప్రారంభోత్సవం చేశారు. పోలీసు యిన్‌స్పెక్టర్ శ్రీ డి. వాసుదేవరావు స్వాగతం చెప్పారు. పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ కె. ఎస్. రామారావు ప్రసంగించారు. సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. కె. మోజస్ విందు చేశాడు. శ్రీ కె. రాజమోహనరావు వందన సమర్పణ గావించారు.

* * *

బందరు జీవితబీమా ఉద్యోగులు "కోర్కెల దినం" జరిపారు. సుమారు 800 మంది పూరేగింపు జరిపారు. ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ ప్రైవేటువర్కర్ల యూనియన్, స్థానిక బ్యాంకి ఉద్యోగులు ఈ పూరేగింపులో పాల్గొన్నారు. శ్రీ సి. అప్పారావు అధ్యక్షతన సభ జరిపారు. శ్రీయుతులు బి. బి. వి, సుబ్బరాయశాస్త్రి, కుప్పా వెంకట్రామశాస్త్రిగారలు ప్రసంగించారు.

* * *

స్థానిక పోస్టాఫీసు వర్కర్ల సంఘం సభ్యుల సాధారణ సమావేశం శ్రీరంగనాయకస్వామి దేవాలయంలో సంఘాధ్యక్షులు శ్రీనాయుడు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సంఘాన్ని రిజిస్టరు చేయించాలని తీర్మానించారు. జమా ఖర్చులను ఆమోదించారు.

ద్రాక్షారామం: ద్రాక్షారామ సమీపంలో పదకొండవ తేదీన కోటిపల్లిలో మహాశివరాత్రి సందర్భమున ద్రాక్షారామ ఫిర్కా విశ్వకర్మోద్ధారక సంఘం ఆధ్వర్యమున సంతర్పణ జరుపబడింది. రాత్రికి తణుకు వాస్తవ్యులు శ్రీ సోన్నాటిత్తల వీరేశలింగం, భాగవతార్‌చే హరికథ చెప్పబడింది.

కాకినాడ : స్థానిక మున్సిపల్ ట్యుటోరియల్ కాలేజి హాకీకోత్సవం ఇటీవల జరిగింది. డాక్టర్ బి. జోగారావు ప్రసంగించారు. పి. ఆర్. ప్రభుత్వ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. శ్రీరామం అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ దంటు భాస్కరరావు ప్రభృతులు ప్రసంగించారు. ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎం. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

ఉయ్యూరు : సర్వోదయ పాదయాత్ర సందర్భంలో స్థానిక కిసాన్‌హోమ్‌వద్ద వుయ్యూరు బ్లాక్ భారత సేవక్ సమాజ్ రన్వీనరు శ్రీ శివరావు మన్నె అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. అఖిలభారత సర్వసేవా సంఘం కార్యదర్శి శ్రీరాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ సర్వోదయమండలి అధ్యక్షులు శ్రీ ప్రభాకర్, రైతు పెద్ద శ్రీ వద్దె శోభనాద్రిగారలు, సర్వోదయ పాదయాత్ర, గ్రామస్వరాజ్యం గురించి నేటి అణుయుగంలో సర్వోదయం ఆవశ్యకతనుగురించి ఉపన్యసించారు. శ్రీ లలిత కళాసమితి అధ్యక్షులు డాక్టరు కె. రంగారావు అభివందనాలతో సభ ముగిసింది. సభానంతరం సర్వోదయ దళం వారిచే భగవద్గీత బుర్రకథ చెప్పబడింది.

పచ్చల తాడిపర్రు : స్థానిక శ్రీ కుప్పుస్వామి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారస్వత సంఘం వార్షికోత్సవం శ్రీ వాడ్రేవు సత్యనారాయణ (నిడుబ్రోలు జిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు) అధ్యక్షతను ఎనిమిదవ తేదీన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ వేగంట సుబ్బారావు పాఠశాల నివేదికయును, సారస్వత సంఘ కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి సంఘ నివేదికను సమర్పించారు. అనంతరం శ్రీ నాగళ్ళ గురుప్రసాద్(లెక్చరర్ ఆంధ్ర లయోలా కాలేజి) "కవి సంఘం" అను విషయము పై మాట్లాడారు. తరువాత సారస్వత, వ్యాయామ పోటీలలో విజేతలకు శ్రీమతి కె. జయప్రద బహుమతి ప్రదానం చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనల తరువాత శ్రీ వి. శ్రీనివాసరావు వందన సమర్పణ చేశారు.

తెనాలి : స్థానిక రైల్వే స్టేషన్‌లో రైల్వేశాఖ వారిచే నిర్వహించబడుతున్న శాఖాహార ఫలహారశాల సహాయ సంఘానికి ఈ కింది వారిని సభ్యులుగా నియమించారు. కుమారి బి. రాధాకృష్ణ, శ్రీమతి శెట్టిబ్రోతిర్మయి, మంగాదేవి, డాక్టర్ కె. వి. జగన్నాథరావు, శ్రీ పై. వి. వి. గోపాలరావు, శ్రీ పి. వి. పూర్ణచంద్రరావు ఈ సంఘానికి డివిజినల్ కమర్షియల్ సూపరింటెండెంట్ ఎక్స్ - అఫీషియో చైర్మన్‌గా వుంటారు.

పేదమేడపల్లి : మరదాం బ్లాక్ పెదమేడపల్లి గ్రామంలో "వయోజన పాఠశాలకు శ్రీ పి. సీతారామయ్య అధ్యక్షతను ప్రారంభోత్సవం జరిగింది. శ్రీ కుప్పిలి వెంకట రమణమూర్తి వందన సమర్పణ చేశారు. అనంతరం అలాహార విందు జరిగింది.

గుంటూరు : స్థానిక సాహితీ అర్ట్ థియేటర్స్ వారు ఇటీవల "కన్యాశుల్కం" నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీ కె. సుబ్బారావు మధురవాణి పాత్రను సమర్థవంతంగా పోషించారు. గిరీశంగా శ్రీ కోటేశ్వరరావు, రామప్పపంతులుగా శ్రీ ఎం. రామదాసు, సౌజన్యరావుగా శ్రీ ఎ. సత్యనారాయణరావు తమ నటనా కౌశలంతో ప్రేక్షకుల మన్ననలను పొందారు. అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ లక్కరాజు సూర్యనారాయణ స్వాగతం చెప్పారు, కార్యదర్శి శ్రీ బి. కె. విశ్వేశ్వరరావు కళాకారులను పరిచయం చేసి వందన సమర్పణ చేశారు.

తాడేపల్లిగూడెం : స్థానిక రేలంగి చిత్రకళామందిర్ ప్రథమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ కార్యదర్శి శ్రీ పి. సూర్యచంద్రరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు మెంటు నరసింహారావు, వై. గోపాలస్వామి ప్రభృతులు ప్రసంగించారు. నీనీ నటుడు, సినిమా హాలు అధిపతి శ్రీ రేలంగి వెంకట్రామయ్య వందన సమర్పణ చేశారు.

* * *

స్థానిక సెంట్రల్ వేర్‌హౌస్ సహాసంఘం సమావేశం ఇటీవల జరిగింది, గిడ్డంగులలో నిల్వచేసే బియ్యం, ధాన్యానికి కూడా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులు అడ్వాన్సులు యివ్వడానికి సౌకర్యం కలుగజేయవలసినదిగా అధికారులకు విజ్ఞప్తి చేశారు. శ్రీ జి. వి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

* * *

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ (ప్రాంతీయ పథకం) శ్రీ సి. హనుమంతరావు, సాయిల్ సైన్స్ స్పెషలిస్టు శ్రీ డి. ఎం. వి. ప్రసాదరావుతో కలసి గణపవరం వెళ్ళి అక్కడ రాబీపంట ప్రదర్శన మడులను చూశారు. రాబీపంట సత్వరంగా నాటవలసిన అవసరాన్ని ఆయన వివరించారు.

బాయిలర్ అటెండెంట్సు పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 18—1964 జనవరి నెలలో కాకినాడలో జరిగిన బాయిలర్ అటెండెంట్స్ పరీక్షలో క్రింది అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్టు ప్రకటించారు.

మొదటి తరగతి : శ్రీయుతులు ఎన్. నారాయణ; అత్తిలి సూర్యనారాయణ; రొండాల అప్పారావు; ఎం. రాజుపిళ్లై; అబ్దుల్ మజీద్ ఖాన్; తుకారాం దాజీబాపవార్; మొహమ్మద్ ఖాజీమ్; జి. వెంకటరావు.

రెండవ తరగతి: శ్రీయుతులు తోట పోతురాజు, పెనుమాక దేవిడ్, నర్సలనెట్టి అప్పారావు, డి. వీరస్వామి, ఎం. గుర్రయ్య, ఎ. మునుస్వామి. జి. అప్పలస్వామి, వి. సీతారామరెడ్డి, గంగోలు వెంకన్న, ద్వారాపూడి నూకరాజు, తళ్ళపూడి నరసింహులు, అయితే అప్పలస్వామి, మల్లిపూడి కామేశ్వరరావు, యర్ల పెంటయ్య, తిరుపతి అమ్మిరాజు, చదువాల శ్రీరాములు, సీలు మూరయ్య, రాంప్రీత్ ప్రసాద్, ముద్రగడ సూర్యనారాయణ, పెనుమత్స శ్రీరామరాజు, శ్రీరాముల వీరమల్లు, చందనాల రామారావు, గొద్దు సుబ్రహ్మణ్యం.టోను రాయుడు, షేక్ వజీర్, షేక్ హుస్సేన్, బాబు గులాబ్‌సింగ్, వానపల్లి పేరయ్య, షేక్ మునాఫ్, సానం ధర్మరాజు, తెలబత్తుల సూర్యనారాయణ, కాటమూరి తాతమ్మ, వడియాల శ్రీశైలమల్లి కార్జునరావు, కె. చంద్రయ్య, కె. గంగరాజు జోకొండ పెంటయ్య, వీర పద్దాలు, కంచిరాజు, షేక్ సుభాని, కర్రి నాగరాజు, మనికొకల్, చిత్ర అల్లయ్య, ఎడ్ల ఘుత్యాలు, ఆర్.అప్పారావు, యు.బి. కృష్ణారావు, వి. ఉమామహేశ్వరరావు, బొండు సత్తిరాజు, నక్కన రాములు, ఎల్. కృష్ణమూర్తి, మహ్మద్ గులాబ్, సి. ఇమ్మాన్యుయేల్, విక్టర్ దీసౌజ, కె. రఘునాథ్, (మత్యాలస్వామి కుమార్తు) చలమల రాఘవయ్య,కొలచే రాఘవయ్య,గౌడ బాలచంద్రన్, చింతల అప్పలనాయుడు,అల్లం లీలావతారమూర్తి, రేవల్లి కిష్టయ్య, ఎం. రాజన్న, వాతలూరు లక్ష్మీనారాయణరెడ్డి, దుర్గప్ప రంగప్ప, మల్లెంపల్లి నారాయణ, వొంగిటి శ్రీనివాసులు, అబ్దుల్ కుదూస్, నెల్లూరు చెంచయ్య, కోసంగుండ్ల రోసయ్య, ఎస్. మొహబూబ్ సాహెబ్, కె. కోటేశ్వరరావు, టి. కాసిం సాహెబ్, కంకిపాటి మోజెస్ దేవిడ్, తెల్ల యూసుఫ్, ఎం. వి. సత్యనారాయణ, భీమని హరిగోవిందజమున్‌దాస్, కె. కన్నయ్య, పీజేర్ల యేసేపు, సిరసపల్లి అప్పన్న, జి. పల్లయ్య, కొత్తాల పాపారావు, తురిమిడి ఆచార్యులు, రొంగాల వీరబాలు, పెంకి సింహాచలం. ఎస్. రామమోహనరావు, గాది పోతరాజు, పైల గురువులు, పెండంది బసవరాజు, బండారు అర్జున లక్ష్మణరావు, రాజు లక్ష్మీనారాయణ, బొండా నరసింహస్వామి, ఎర్రబోలు హరనాథ్, గంగిరెడ్డిగారి నారాయణరెడ్డి, సామర్ల వెంకటేశ్వరరావు, టి. ఆర్. శ్రీధరమ్ నాయర్, ఇందుకూరి సత్యనారాయణరాజు, కమ్ముల హరినాథబాబు, కందవల్లి నతానియేలు, సిగటపు సుబ్బారావు, ఎ. రాఘవన్, బాడిగ ధర్మారావు, ప్రెసింగి నాగేశ్వరరావు, కుండరి వసంతరావు, అయ్యంకి నాగేశ్వరరావు, కోనిరెడ్డి సత్యనారాయణ, జి. నారాయుడు, జి. కోటయ్య, మొహమ్మద్ మోజమ్, నాన్నెఖాన్, రెడ్డి అప్పలసూరి.

శ్రీ సామ్యూల్ కుసుమన్ పరిచయం నిర్వహించి ముగించింది.

చాటపర్రు మండల కాంగ్రెసు అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయిన శ్రీ వంకినేని బసవారావు

అభినవ తిక్కనకు ముదునూరులో సన్మానం

ముదునూరు, ఫిబ్రవరి 18— స్థానిక హైస్కూల్ "సారస్వత సంఘం" యాజమాన్యాన ఇటీవల అభినవ తిక్కన శ్రీ తుమ్మల సీతారామమూర్తి గారికి నూతన వస్త్రముల నొసగి, 116 రూపాయలు బహూకరించి సన్మానం చేశారు.

ఈ సందర్భంలో శ్రీ అన్నే అంజయ్య అధ్యక్షతను సభ జరిగినది. సభలో శ్రీ సీతారామమూర్తి తమకు చేసిన సన్మానానికి కృతజ్ఞతను తెలియజేస్తూ, తాము రచించిన వివిధ రచనలలో ముఖ్య ఘట్టాలను చదివి వినిపించారు. శ్రీ ముదునూరు సత్యనారాయణ కవిగారిని గురించి పద్యాలను వ్రాసి చదివారు. కృష్ణాజిల్లా లోకల్ బోర్డు ఆఫీసు చైర్మన్ శ్రీ కలపాల సూర్యప్రకాశరావు కూడా ప్రసంగించారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. ఎస్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

కవిరాజు వర్ధంతి

విజయవాడ, ఫిబ్రవరి 18 — కవిరాజు త్రిపురనేని రామస్వామి దొవరిగారి వర్ధంత్యుత్సవం 21వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు స్థానిక శ్రీ రామమోహన గ్రంథాలయంలో డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతకు జరుగుతుంది.

ముఖ్యమంత్రి నియామకం

శ్రీ సంజీవరెడ్డికి అధికార మివ్వాలని శ్రీ అమృతరావు ప్రకటన

గుంటూరు, ఫిబ్రవరి 18— సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి తమ పదవికి రాజీనామా నిచ్చి యావద్భారత దేశానికి ఒక ఉన్నతమైన సత్సంప్రదాయాన్ని నెలకొల్పారని గాంధిమిషన్ అధ్యక్షులు శ్రీ టి. అమృతరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ సంజీవరెడ్డి దేశానికెంతో సేవ చేశారు గనుకను, తమ పదవికి రాజీనామాచేసి ఒక సత్సంప్రదాయాన్ని నెలకొల్పి ఈ క్లిష్ట పరిస్థితులలో మనలను వదలి పోకున్నారు గనుకను తన వారసుని ఎన్నిక చేసే అధికారాన్ని ఆయనకే యిచ్చి ఆయన యెదల మనకుగల గౌరవాన్ని ప్రకటించాలని, కాంగ్రెసు వాదులను కాంగ్రెసు లెజిస్లేటివ్ సభ్యులను శ్రీ అమృతరావు అభ్యర్థించారు.

బళ్ళారిలో రాఘవ కళామందిర్

శ్రీ గోపాలరెడ్డిచే ప్రారంభోత్సవం

బళ్ళారి, ఫిబ్రవరి 18 —ప్రఖ్యాత రంగస్థల నటుడు స్వర్గీయ రాఘవ స్మారక చిహ్నంగా ఇక్కడ నిర్మించిన కళామందిరానికి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి మొన్న ప్రారంభోత్సవం చేశారు. ఈ కళామందిరం నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు విరాళాలు అందజేశారు.

శ్రీ రాఘవ నటనాచాతుర్యాన్ని శ్రీ గోపాలరెడ్డి, మైసూరు హోం మంత్రి శ్రీ ఆర్. ఎమ్. పాటిల్‌లు వివరించారు.

కాఫీ బోర్డు చైర్మన్ శ్రీ వి. సీతారామరెడ్డి ఈ సందర్భంలో ప్రత్యేక సందేశము ఆవిష్కరించారు.

ఈ కళామందిర్‌లో నాట్య, నాటక, సంగీత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

శ్రీ ఎ. బలరామరెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 18 —రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఎ. బలరామరెడ్డి నేడు ఇక్కడ నుంచి బయలుదేరి కోదాడ వెడతారు. ఆయన విజయవాడ, బాపట్ల, ముదినేపల్లి పర్యటించి 20 వ తేదీ రాత్రికి తిరిగి వస్తారు.

ఆకాశవాణి

గురువారం, ఫిబ్రవరి 20

(శక 1885 ఫాల్గుణ 1)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥6_30కుభోదయం, 6_35 ప్రసార విశేషాలు. 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_45 భక్తిరంజని, 6_55 సూక్తిముక్తావళి, 7_00 తెలుగులో వార్తలు, 7_15 చతురంచం (రచనల కార్యక్రమం), 7_30 హెచ్. సి, రాజగోపాల్ : వేణువు, 8_00 ఆంగ్లమున వార్తలు, 8_15 ప్రాంజలి, 8_30 డి, రమాదేవి, ఎ, ఇందిర, మ॥ 10_40 క్రికెట్ సమీక్ష, 11_40 మాధ్యమిక పాఠశాలలకు, 12_20 లలిత సంగీతం, 12_30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే), 1_00 రమాదేవి, ఎ. ఇందిర, 1_30 ఫిల్మ్ సంగీతం, 1_50 తెలుగులో వార్తలు, 2_35 క్రికెట్ సమీక్ష, సా॥ స్థానిక ప్రకటనలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_15 నేటి విశేషం, 6_20 గ్రామస్థుల కార్యక్రమం-రాణి రుద్రమ (బుర్రకథ), 7_00 తెలుగులో వార్తలు, 7_30 ప్రసంగం (హైదరాబాద్ నుంచి రిలే), 7_40 విరామ సంగీతం, 7_45 రాగం, తానం, పల్లవి, 8_30 రేడియో న్యూస్ రీల్, 9_40 లలిత సంగీతం, 8_55 నేటి విశేషాలు, 8_00 ఆంగ్లమున వార్తలు, 9_25 లలిత సంగీతం, 10_30 ఆంగ్లంలో వార్తలు, 10_35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

405,4 మీ (740 కిలోసై)

ఉ॥ 6_30 సుప్రభాతం, 6_40 ఆంగ్లంలో వార్తలు, 6_45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే), 6_55 సూక్తిముక్తావళి, 7_00 తెలుగులో వార్తలు, 7_30 లలిత సంగీతం : ఎస్. లలిత కుమారి, 7_45 బాబ్జాడి ఇదు భాషాన్, శ్రీమతి : వయోలిన్, 8_00 ఆంగ్లమున వార్తలు, మ॥ 10_40 క్రికెట్ సమీక్ష, 11_40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుంచి రిలే), 12_30 కార్మికుల కార్యక్రమం, 1_30 లలిత సంగీతం : ఎస్. లలిత కుమారి, 1_50 తెలుగులో వార్తలు, 2_00 హైదరాబాద్ బి వలె, 2_30 ఓరామ సంగీతం, 2_35 క్రికెట్ సమీక్ష, సా॥ స్థానిక ప్రకటనలు, 6_05 ప్రాంతీయ వార్తలు, 6_15 ప్రస్తుతాంశం, 7_00 తెలుగులో వార్తలు, 7_30 హైదరాబాద్ బి వలె, 7_45 రాగం, తానం, పల్లవి, 8_30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుంచి రిలే), 8_40 విరామ సంగీతం, 9_45 ఖ్యాయం హుస్సేన్ : సారంగి, 8_55 నేటి ఓ విశేషాలు, 9_00 ఆంగ్లమున వార్తలు, 10_00 ప్రభా అత్రే : బయాల్, 10_30 ఆంగ్లంలో వార్తలు, 10_35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

322,6 మీ (930 కిలోసై)

ఉ॥ 6_30 హైదరాబాద్ ఎ వలే, 8_00 హైదరాబాద్ ఎ వలె, 10_40 హైదరాబాద్ ఎ వలె, 12_10 ఎ. కె. సి. సటరజన్: క్లారినెట్, 12_30 హైదరాబాద్ ఎ వలె, 1_00 కె. ఆర్. సుబ్బులక్ష్మి సచేశన్, 1_30 హైదరాబాద్ ఎ వలె, 2_00 కె. ఆర్. సుబ్బులక్ష్మి సచేశన్, 2_30 హైదరాబాద్ ఎ వలె, సా॥ 6_00 హైదరాబాద్ ఎ వలె, 6_20 గ్రామస్థుల కార్యక్రమం, 7_00 తెలుగులో వార్తలు, 7_15 గ్రామస్థుల కార్యక్రమం, 7_30 విజ్ఞానసత్ర ప్రగతి : రోడసీయానం శ్రీ మల్లిపూడి సంజీవరావు ప్రసంగం. 7_40 విరామ సంగీతం, 7_45 హైదరాబాద్ ఎ వలె, 8_45 శ్రీకృష్ణ లీలాతరంగిణి నుంచి తరంగాలు, 8_55 హైదరాబాద్ ఎ వలె, 9_25 విరామ సంగీతం, 10_35 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416,7 మీ (720 కిలోసై)

ఉ॥ 6_45 మంగళగానం, 7_05 వాద్యగోష్ఠి, 7_30 సి. సుబ్రహ్మణ్య పిళ్లై : వయోలిన్, 8_00 మధుర గీతం, మ॥ 10_40 క్రికెట్ సమీక్ష, 12_30 మాధ్యమిక పాఠశాలలకు, 1_00 మహిళా మండలి (శ్రీలంక కార్యక్రమం), 1_30 గానమంజరి, 1_50 గీతమంజరి, 2_10 ఉన్నత పాఠశాలలకు, 2_35 క్రికెట్ సమీక్ష, సా॥ 5_30 తిరుప్పులి వనం బి. ఎతిరాజ పిళ్లై : నాదస్వరం, 8_15 గీతమంజరి, 8_30 రేడియో న్యూస్ రీల్, 8_40 వాద్య సంగీతం, 9_00 సరోజినీ రామారావు, 9_30 సంగీతామృతం : ఎమ్. ఎల్, వసంతకుమారి, 10_30 వాతావరణ సూచన, జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

211,3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6_40 ఆంగ్లమున వార్తలు, 6_45 మద్రాస్ ఎ వలె, 7_00 తెలుగులో వార్తలు, 7_15 సంగీత మంజరి, 7_30 మద్రాస్ ఎ వలె, 8_00 ఆంగ్లమున వార్తలు, మ॥ 12_00 కార్మికుల కార్యక్రమం, 12_30 మద్రాస్ ఎ వలె, 1_00 కదంబం, 1_30 ఆంగ్లమున వార్తలు, 1_40 గీతమంజరి, 1_50 తెలుగులో వార్తలు, 2_00 మధుర గీతం, 2_10 మద్రాస్ ఎ వలె. సా॥ 5_30 పాశ్చాత్య సంగీతం, 6_00 ఆంగ్లమున వార్తలు, 6_35 సి. సుబ్రహ్మణ్య పిళ్లై : వయోలిన్ 7_00 తెలుగులో వార్తలు 7_15 వేణువు, గోటువాద్యం. 7_30 సరోజినీ రామారావు. 8_30 శ్రోతలు కోరిన పాటలు, 8_55 నేటి విశేషాలు, 9_00 ఆంగ్లమున వార్తలు, 9_30 ఉమా ఆనంద్ అంగ్ల ప్రసంగం (ఢిల్లీ నుంచి రిలే), 10_35 జన గణ మన ప్రసార సమాప్తి.

బందరులో సత్యాగ్రహం ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, ఫిబ్రవరి 19—అదనపు భూమి శిస్తు చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహం సందర్భంలో నిన్న ఉదయం స్థానిక తాలూకా కార్యాలయం ఎదుట మొదటి జట్టు సత్యాగ్రహం ప్రారంభించింది.

ఆరుగురు సత్యాగ్రహులు గల ఈ జట్టుకు పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మోదుమూడి శ్రీహరిరావు నాయకత్వం వహించారు.

పోలీసులు ఎంత నిరోధించినా సత్యాగ్రహులు తాలూకా ఆఫీసు వరండాలోనికి ప్రవేశించడానికి ప్రయత్నించగా వారిని చిల కలపూడి పోలీసుస్టేషన్‌కు తీసుకొనివెళ్ళినట్టు పోలీసు వర్గాలద్వారా తెలుస్తున్నది.

రామచంద్రపురంలో

అదికశిస్తు విధింపుకు వ్యతిరేకంగాను, బందర్ల పంపకం జరగాలని కూడుగోదావరి జిల్లా, రామచంద్రపురం తాలూకా కార్యాలయంముందు మొన్నపదవతేదీ నుంచి శ్రీ పాలచర్ల పద్మనరామన్న (ఎం. ఎల్. ఏ) నాయకత్వాన సత్యాగ్రహం జరుగుతున్నది.

పదకొండవ తేదీ నెలవు కారణంగా సత్యాగ్రహం జరుగలేదు, 12,13,14 తేదీలలో శ్రీయుతులు తేతల అమ్మిరెడ్డి, ఇళ్ళచంద్రన్న, బుద్ధవరపు సూర్యనారాయణమూర్తి గారల నాయకత్వాన సత్యాగ్రహం కొనసాగింది. ఇప్పటికి సత్యాగ్రహుల సంఖ్య 20 కి పెరిగింది.

తాలూకాలో ఇంతవరకు సత్యాగ్రహులుగా నూరుమంది పేర్లు నమోదయినాయట.

పాతపట్నంలో

పాతపట్నంలో అయిదవ తేదీన పదకొండు మందితో ప్రారంభమైన సత్యాగ్రహం 14 వ తేదీనాటికి 125 మందికి పెరిగింది.

సత్యాగ్రహులు తాలూకా ఆఫీసులోనికి చొచ్చుకొని రావాలని ప్రయత్నించడం, పోలీసులపై రాళ్ళి చర్యలకు దిగడంతో పోలీసులు లాఠీ ప్రయోగం కూడా చేసినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

ఈ సందర్భంలో 13 వ తేదీన జరిగిన బహిరంగసభలో శ్రీయుతులు నండూరి ప్రసాదరావు, వి. రామలింగాచారి, దారపు గోవిందరాజులు ప్రభృతులు ప్రసంగించారు, సత్యాగ్రహులలో అధికసంఖ్యాకులు గిరిజనులట.

అవనిగడ్డలో

కృష్ణాజిల్లా కోడూరు ప్రాంతానికి చెందిన 34 మంది స్త్రీలు పూరేగింపు జరిపి, అవనిగడ్డలో తాలూకా ఆఫీసువద్ద పోలీసులు అటకాయించిన ఆఫీసులో ప్రవేశించారట. వీరిని పోలీసులు అరెస్టు చేసినట్టు తెలుస్తున్నది.

కందుకూరులో

నెల్లూరు జిల్లా కందుకూరులో తాలూకా కార్యాలయంవద్ద పదకొండవ తేదీ నుంచి సత్యాగ్రహం జరుగుతున్నది, అయితే ఈ సత్యాగ్రహం ఏదో ఒక వేళలో మాత్రమే జరుగుతున్నదట.

తాలూకా కచ్చేరీలో గత మూడు రోజులలో (14 వ తేదీ వరకు) 45 వేల రూపాయలు శిస్తు జమ కట్టబడిందట.

వరంగల్‌లో

అదనపు భూమి శిస్తుకు నిరసనగా వరంగల్ జిల్లా నర్సంపేటలో 25 వ తేదీన సత్యాగ్రహం చేయడానికి శ్రీ వి. దామోదరరెడ్డి జిల్లా అఖిల పక్ష కార్యావరణ సమితికి ప్రమాణ పత్రం సమర్పించారు.

నరసరావుపేటలో

అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా నిన్న ఇక్కడ శ్రీ కొమ్మినేని నాగభూషణం నాయకత్వాన పదిమంది ఆర్. డి. ఓ. ఆఫీసు ముందు సత్యాగ్రహం జరిపారు.

ఎవరినీ అరెస్టు చేయలేదు.

మంగళగిరిలో

మంగళగిరి సమితి కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ నాగళ్ళ రామకృష్ణయ్య నాయకత్వాన 24 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు నిన్న ఇక్కడ ఊరేగింపు జరిపి, డిప్యూటీ తహసీల్దారు కార్యాలయం ఎదుట సత్యాగ్రహం జరుపుతున్నారు.

ఉదయం పదిగంటలనుంచి ఆఫీసు వరండాలో కూర్చొని నినాదాలతో సత్యాగ్రహం జరుపుతున్నారు. పోలీసు బందోబస్తుచేశారు, పరిస్థితి ప్రశాంతంగా వున్నది.

ఆఫీసు వరండాలో కూర్చొని పికెటింగ్ చేయడం మూలంగా నిన్న ఆఫీసువని స్తంభించిపోయింది.

నూజివీడులో

అదనపు భూమిశిస్తు రద్దు, బంజరు భూముల పంపిణీలకై రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సత్యాగ్రహ ఉద్యమాన్ని పురస్కరించుకుని 14 వ తేదీన స్థానిక తాలూకా ఆఫీసు, కలెక్టరు ఆఫీసుల ఎదుట సుమారు 50 మంది సత్యాగ్రహులు శాంతియుతంగా సత్యాగ్రహాన్ని జరిపారు.

అవనిగడ్డలో

బందరు, ఫిబ్రవరి 19—శ్రీ నిడమానూరు శ్రీనివాసరావు మరి 26 మంది ఇన్న ఉదయం నుంచి సాయంకాలం వరకు అవనిగడ్డ తాలూకా కార్యాలయం దుందు అదనపు భూమి శిస్తును ఉపసంహరించాలని, బంజరు భూములను పంపిణీ చేయాలని నినాదాలు చేస్తు సత్యాగ్రహం జరిపినట్టు ఇక్కడకు సమాచారం అందింది.

ఈ సత్యాగ్రహం జరిపిన వారందరు

తూర్పు గోదావరిజిల్లా, రంగంపేట గ్రామీణ పశువైద్యశాలకు అయిదు వేల రూపాయలు విరాళ మిచ్చిన శ్రీ పుండవిల్లి వీరవెంకట శేషగిరిరావు

పలివెల వద్ద వ్యాన్ ప్రమాదం

డ్రయివర్ మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అంబాజీపేట, ఫిబ్రవరి 18—శ్రీ అంబాల రంగారావుకు చెందిన ఒక వ్యాన్ బొబ్బర్లంక నుంచి తిరిగివస్తూ 15 వ తేదీన రాత్రి ఒంటి గంటన్నరకు కొత్తపేట సమీపంలోని పలివెల వంతెనవద్ద కాలువలోకి దొల్లాపడినది.

పెబ్బెట్టి పట్టాలి (30) అనే డ్రైవర్ మరణించాడట. క్లీనర్ బొంతు చిరంజీవిరావు వ్యాన్‌లో నుంచి బయటపడి దూకి ప్రాణరక్షణ చేసుకొన్నాడని తెలుస్తున్నది. డ్రైవర్ మృతదేహాన్ని కాలువలో నుంచి బయటకు తీశారు. వ్యాన్‌లో డ్రైవర్, క్లీనర్ మాత్రమే వున్నారు.

ప్రమాదం జరిగిన తరువాత కొత్తపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో ప్రమాద స్థలానికి వెళ్లారు. క్లీనర్‌ను కస్టడీలోతీసుకొని తేనును సమోదు చేశారు. ప్రమాదాన్ని గురించి దర్యాప్తు చేస్తున్నారు.

రేపల్లెలో సరోజినీనాయుడు జయంతి

రేపల్లె, ఫిబ్రవరి 18—యువ సమాఖ్య సభ్యులు శ్రీమతి సరోజినీనాయుడు జయంతి సభను జరిపారు. శ్రీ బట్టు హరిబాబు చిత్రించిన సరోజినీనాయుడు చిత్రపటాన్ని వేదికపై అలంకరించారు. ఈ సందర్భంలో ఏర్పాటయిన సభకు శ్రీ మోటూపల్లి లక్ష్మీకాంతారావు అధ్యక్షత వహించారు. శ్రీయ

"గుంటూరును మెయిన్ లైన్‌తో కలపాలి"

జిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

గుంటూరు, ఫిబ్రవరి 18—స్థానిక శ్రీరామ క్షేత్రంలో గుంటూరు జిల్లా రైల్వే ప్రయాణీకుల సంఘంసమావేశం శ్రీసి. జగన్నాథంశాస్త్రిగారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. కలకత్తా, మద్రాసు, బొంబాయి, హైదరాబాద్ నగరాలకు వెళ్ళే ప్రయాణీకుల సౌకర్యార్థం గుంటూరును మెయిన్ లైనుతో కలపాలని, ఆర్. టి. సి. అధికారులు స్థానిక బస్ స్టాండులో ప్రయాణీకులకు మంచినీరు, మరుగుదొడ్లు, దీపాల సౌకర్యాలు కలుగచేయాలని తీర్మానించారు.

మహిళా దినోత్సవం

స్థానిక మహిళా సంఘం ఆధ్వర్యాన స్త్రీల దినోత్సవం శ్రీమతి సరోజినీదేవి అధ్యక్షతను ఇటీవల జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రారంభోత్సవం చేశారు. కుమారి ఏ. లీలావతి, కుమారి జి. సుగుణమ్మ, కుమారి ఎం. మేరీ తమ ప్రసంగాలలో సంఘంలో మహిళల పాత్రను వివరించారు. పట్టాభిపురం, కొత్తపేట పాఠశాలల బాలికలు సంగీత, నృత్య ప్రదర్శనలు జరిపారు.

కోటప్పకొండ తిరునాళ

కోటప్పకొండవద్ద ఇటీవల జరిగిన మహాశివరాత్రి పుణ్యదినం సందర్భంలో లక్షమందికి పైగా యాత్రికులు పాల్గొని, కోటేశ్వర స్వామికి పూజలు చేశారు. గుంటూరు జిల్లా పరిషత్తువారు యాత్రికులకు కావలసిన సౌకర్యాలు కలుగజేశారు. ఆరోగ్యశాఖవారు పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. సమాచార, ప్రజాసంబంధాల శాఖవారు యాత్రికుల వినోదార్థం, చలనచిత్ర ప్రదర్శనలు నిర్వహించారు.

జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి, పోలీసు సూపరింటెండెంటు ఉత్సవం యేర్పాట్లను పర్యవేక్షించారు.

పుదుచ్చేరి అసెంబ్లీ బడ్జెట్టు సమావేశం ఫిబ్రవరి 29 వ తేదీన ప్రారంభ మౌతుందని ముఖ్యమంత్రి శ్రీ ఇ. గౌల్డ్ సోమవారం నాడు తెలియజేశారు.

ఏలూరు అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక

70 లక్షలతో ప్రభుత్వం రూపొందిస్తున్నట్టు పౌరసన్మాన సభలో మంత్రి ఆలపాటి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, ఫిబ్రవరి 18—

ఏలూరు పట్టణాభివృద్ధికి 70 లక్షల రూపాయలు వ్యయం కాగల ఒక బృహత్ప్రణాళికను రూపొందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని రాష్ట్ర మునిసిపల్ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నిన్న ఇక్కడ వెల్లడించారు.

స్థానిక పురిపాలక సంఘం తనకు జరిపిన పౌర సన్మానానికి సమాధానమిస్తూ మంత్రి పై విధంగా చెప్పారు.

అంతకు ముందు మంత్రి పాత బస్సు స్టాండు సమీపంలో కొత్తగా నిర్మింపనున్న కూరగాయల మార్కెట్ కు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, పురపాలక సంఘాలు కూడా తమ పట్టణాల అభివృద్ధికి సంబంధించిన పంచవర్ష ప్రణాళికలను నిర్ణీత వరదకుంటే, ప్రభుత్వం తప్పకుండా సహాయం చేస్తుందని చెప్పారు.

కమిషనర్ శ్రీ ప్రేమ్‌చంద్ సమర్పించిన నివేదికలో క్రొత్త కూరగాయల మార్కెట్‌లో 42 స్టాల్స్, ఒక క్యాంటీను వుండగలవని, దీనికి 2 లక్షల 50 వేలు ఖర్చు కాగలదని, సంవత్సరానికి 1,360 రూపాయలు ఆదాయం రాగలదని, రాష్ట్ర ప్రభుత్వం ఒకలక్ష 65 వేలు అప్పుగా మంజూరు చేస్తే 15 సమాన వాయిదాలలో అప్పు తీర్చడానికి వీలుపుంటుందని పేర్కొన్నారు.

మునిసిపల్ చైర్మన్ శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ కౌన్సిల్ తరపున మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. అందులో పట్టణంలో నీటి సరఫరా అభివృద్ధికి 20 లక్షల రూపాయల ఋణానికి సిఫార్సు చేసినందుకు మంత్రికి కృతజ్ఞత వెల్లడించారు. తమ్మిలేరు వరదలవల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తుల నిమిత్తం ఎక్కువ మొత్తం మంజూరు చేయాలని, మునిసిపల్ స్థలాలు ఆక్రమించుకొన్న వారికి వసతి కల్పించుటకై లంకపేట, ఇజ్రాయల్‌పేట దుపగు ప్రాంతాల అభివృద్ధి పథకం ఒకటి ఉద్దేశించబడిందని. దానికి ఎనిమిది లక్షలు ఖర్చు కాగలదని, ఆ పథకాన్ని ఆమోదించాలని కోరారు. శనివారపుపేట రైల్వే క్రాసింగ్‌వద్ద ఓవర్‌బ్రిడ్జి నిర్మించాలని, దానికి తాను నాలుగు లక్షలు చెల్లించ దానికి అంగీకారం తెలిపామని చెప్పారు.

మంత్రి శ్రీ ఆలపాటి తనకు జరిగిన పౌరసన్మానానికి కృతజ్ఞత ప్రకటించి, విజయవాడ, ఏలూరువంటి పట్టణాలలో నేటికీ మూగర్భ మురుగుపారుదల పథకాలు పూర్తి చేసుకొనలేకపోయామని అన్నారు.

డ్రైనేజి స్కీమ్‌నుంచి "ఆక్సిజన్ ఫిష్ పాండ్స్" కొత్తగా తీసుకొనడంవల్ల, ఆర్థికంగా లాభం వుంటుందని చెప్పారు. ఏలూరులో డ్రైనేజి నగం ప్రాంతానికి ఒక సంవత్సరంలో పూర్తి అవుతుందని మిగిలిన ప్రాంతానికి మరొక ఏడాదికి పూర్తి కాగలదని ఆయన వెల్లడించారు.

అసలు డ్రైనేజి వాటర్ స్కీముల్లో కొన్ని పొరపాట్లు జరిగాయని సాంకేతిక నిబ్బంది, లోపంవల్ల ప్రభుత్వం ఆర్థికనష్టం కాగలదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్ వారు సొమ్ము కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

వేదికపై శ్రీ బాపినీడు, శ్రీ ఈదుల వెంకట్రామయ్య, మునిసిపల్ చైర్మన్, కమిషనర్ ఆసీను లయ్యారు.

ఈ ఉత్సవానికి శ్రీయుతులు మాలే వెంకటనారాయణ, శీర్ల బ్రహ్మయ్య, ఆర్. ఏసుపాదం, గుడిమెట్ల గంగరాజు, శిరిపల్లి సత్యనారాయణ, భోజరాజు బుచ్చిరామయ్య ప్రభృతులు హాజయ్యారు.

తర్వాత పురపాలక సంఘం కార్యాలయం సమీపంలో ప్రత్యేకంగా నిర్మించిన పెద్ద పందిరిలో మంత్రికి పౌరసన్మానం జరిగింది. కూరగాయల వర్తకుల సంఘంవారు మంత్రి గౌరవార్థం విందుచేశారు.

ఇంతకు ముందు ఏలూరు మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్స్ ఇష్టాగోష్ఠి సమావేశం శ్రీ బలభద్ర కృష్ణారావుగారి మేడలో జరిగింది. మంత్రి శ్రీ ఆలపాటి పాల్గొన్న ఈ సమావేశంలో కౌన్సిలర్ శ్రీ కొమ్మా రామచంద్రరావు కొన్ని సూచనలు చేశారు. ఈ సూచనలను మంత్రి ప్రస్తావించి, ఏలూరులో వేసవి కాలంలో త్రాగ్జలిక మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విషయం, ఇటీవల తమ్మిలేరు వరద ప్రకోపం వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల నిమిత్తం అప్పులు చేయడం గురించి స్థానిక మునిసిపల్ డిస్పెన్సరీలకు భవనాలు నిర్మించే విషయం ఆలోచించగలనని తెలియజేశారు.

జంక్‌షీట్ పాయింట్లను డ్రైఎర్త్ రెట్రిన్చ్‌గా మునిసిపాలిటీవారే డబ్బు ఖర్చుపెట్టి దూచుకొనాలని మంత్రి హితవు పరిచారు. పురపాలక సంఘాధ్యక్షులకు పట్టణ వీధులను సందర్శించేందుకు వీలుగా వాహన సౌకర్యం కలిగించితే బాగుంటుందని శ్రీ కొమ్మా సూచించారు.

శనివారపుపేట, కంట్రికగూడెం పంచాయతీలను ఏలూరుమునిసిపాలిటీలో కలపాలన్న ప్రతిపాదన విషయంకూడా శ్రీ కొమ్మా రామచంద్రరావు ప్రస్తావించారు. ఈ విషయాలలో మాత్రం మంత్రి ఏమీ చెప్పలేదు.

ఈ సమావేశానికి శ్రీయుతులు నరహరశెట్టి సూర్యనారాయణ, బలభద్ర కృష్ణారావు, కంచుల సూర్యం, చంద్రపాటి సుబ్బారావు, తూతా లక్ష్మీసత్యనారాయణ, రాజా చలపతిరావు, జి. వెంకటేశ్వరరావు, మగ్బుల్, మల్లి రాములు, మైనంపాటి శ్రీనివాసరావు, వీరం నరసింహారావు, ఖరీమ్, నార్ని రాజ వీరయ్య, మోతే కృష్ణారావు హాజరయ్యారు. మంత్రిపెంట పరిషత్ అధ్యక్షులు శ్రీ బాపినీడు వున్నారు.

16వ తేదీ రాత్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ మంత్రి గౌరవార్థం విందు చేశారు.

తెనాలిలో అంజనేయ నగర్ అభివృద్ధి పథకం

అమలుకు రు. 50 వేల అప్పుకై మునిసిపాలిటీ అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 18— తెనాలిలోని అంజనేయనగర్ అభివృద్ధి పథకాన్ని అమలు జరిపే నిమిత్తం తెనాలి మునిసిపాలిటీవారు 50 వేల రూపాయల అప్పు మంజూరు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

నిర్మల్ పట్టణం (ఆదిలాబాద్ జిల్లా) బృహత్తర ప్రణాళికను అమలుజరపడానికి 20 వేల రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా నిర్మల్ మునిసిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

లన్న అభిప్రాయం వున్నట్టు కూడా మంత్రి వెల్లడించారు.

పిల్లల మనస్తత్వాన్ని బట్టి విద్య గరపవలదని, అందుకు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి ప్రాథమిక విద్యా విధానాన్ని పూర్తిగా అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు.

పాల సరఫరా పథకం చేపట్టినందుకు మంత్రి మున్సిపాలిటీని అభినందించారు.

కమిషనర్ శ్రీ ప్రేమచంద్ సమర్పించిన నివేదికలో పట్టణంలోని 47 ప్రాథమిక పాఠశాలలకో పాలు ఉచితంగా సరఫరా చేయబడగలవని తెలియజేశారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ హర్షాదుకూ ఈ పథకానికి రెండు వేలు మంజూరు చేశారని, ఇది నెల రోజుల పాటు పంచిపెట్టడానికి మాత్రమే సరిపోతుందని, సంవత్సరమంతా పాలు ఉచితంగా పంచిపెట్టాలంటే 14 వేలు ఖర్చు కాగలదని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిషత్ వారు సొమ్ము కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

వేదికపై శ్రీ బాపినీడు, శ్రీ ఈదుల వెంకట్రామయ్య, మునిసిపల్ చైర్మన్, కమిషనర్ ఆసీను లయ్యారు.

ఈ ఉత్సవానికి శ్రీయుతులు మాలే వెంకటనారాయణ, శీర్ల బ్రహ్మయ్య, ఆర్. ఏసుపాదం, గుడిమెట్ల గంగరాజు, శిరిపల్లి సత్యనారాయణ, భోజరాజు బుచ్చిరామయ్య ప్రభృతులు హాజయ్యారు.

తర్వాత పురపాలక సంఘం కార్యాలయం సమీపంలో ప్రత్యేకంగా నిర్మించిన పెద్ద పందిరిలో మంత్రికి పౌరసన్మానం జరిగింది. కూరగాయల వర్తకుల సంఘంవారు మంత్రి గౌరవార్థం విందుచేశారు.

ఇంతకు ముందు ఏలూరు మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్స్ ఇష్టాగోష్ఠి సమావేశం శ్రీ బలభద్ర కృష్ణారావుగారి మేడలో జరిగింది. మంత్రి శ్రీ ఆలపాటి పాల్గొన్న ఈ సమావేశంలో కౌన్సిలర్ శ్రీ కొమ్మా రామచంద్రరావు కొన్ని సూచనలు చేశారు. ఈ సూచనలను మంత్రి ప్రస్తావించి, ఏలూరులో వేసవి కాలంలో త్రాగ్జలిక మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేసే విషయం, ఇటీవల తమ్మిలేరు వరద ప్రకోపం వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుల నిమిత్తం అప్పులు చేయడం గురించి స్థానిక మునిసిపల్ డిస్పెన్సరీలకు భవనాలు నిర్మించే విషయం ఆలోచించగలనని తెలియజేశారు.

జంక్‌షీట్ పాయింట్లను డ్రైఎర్త్ రెట్రిన్చ్‌గా మునిసిపాలిటీవారే డబ్బు ఖర్చుపెట్టి దూచుకొనాలని మంత్రి హితవు పరిచారు. పురపాలక సంఘాధ్యక్షులకు పట్టణ వీధులను సందర్శించేందుకు వీలుగా వాహన సౌకర్యం కలిగించితే బాగుంటుందని శ్రీ కొమ్మా సూచించారు.

శనివారపుపేట, కంట్రికగూడెం పంచాయతీలను ఏలూరుమునిసిపాలిటీలో కలపాలన్న ప్రతిపాదన విషయంకూడా శ్రీ కొమ్మా రామచంద్రరావు ప్రస్తావించారు. ఈ విషయాలలో మాత్రం మంత్రి ఏమీ చెప్పలేదు.

ఈ సమావేశానికి శ్రీయుతులు నరహరశెట్టి సూర్యనారాయణ, బలభద్ర కృష్ణారావు, కంచుల సూర్యం, చంద్రపాటి సుబ్బారావు, తూతా లక్ష్మీసత్యనారాయణ, రాజా చలపతిరావు, జి. వెంకటేశ్వరరావు, మగ్బుల్, మల్లి రాములు, మైనంపాటి శ్రీనివాసరావు, వీరం నరసింహారావు, ఖరీమ్, నార్ని రాజ వీరయ్య, మోతే కృష్ణారావు హాజరయ్యారు. మంత్రిపెంట పరిషత్ అధ్యక్షులు శ్రీ బాపినీడు వున్నారు.

16వ తేదీ రాత్రి మునిసిపల్ చైర్మన్ శ్రీ నరహరశెట్టి సూర్యనారాయణ మంత్రి గౌరవార్థం విందు చేశారు.

కాకినాడలో నాటకాల పోటీలు

విజయవాడ ప్రభుత్వ కళాశాలకు ప్రథమ బహుమతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 18— సమాచార శాఖ ఆధ్వర్యాన మండల స్థాయిలో ఇక్కడ జరిగిన సంగీత, నాటక గోష్ఠి పోటీలలో విజయవాడ ఎస్. ఆర్. ఆర్.. సి. వి. ఆర్ కళాశాల వారు ప్రదర్శించిన "ప్రతిధ్వని"కి ప్రథమ బహుమతి. తణుకు జడ్. పి. ఎస్. పి. స్కూల్ వారు ప్రదర్శించిన "అదృష్టరేఖ" నాటకానికి ద్వితీయ బహుమతి లభించాయి. ఈ పోటీలు 16 వ తేదీతో ముగిసాయి.

15 వ తేదీన భీమునిపట్నం మునిసిపల్ హయ్యర్ సెకండరీ స్కూల్‌వారు "ధర్మరథం" పార్వతీపురం జిల్లా పరిషత్ బహుశాఖ్య సాధక ఉన్నత పాఠశాలవారు "దేశభక్తులు" నాటకాన్ని ప్రదర్శించారు శ్రీకాకుళం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల వారు "ప్రణాళిక శుభోదయం" నృత్యనాటిక ప్రదర్శించారు.

16 వ తేదీన స్థానిక పి. ఆర్. ప్రభుత్వ హయ్యర్ సెకండరీ స్కూల్ వారు "శుభోదయం" నాటకం ప్రదర్శించారు. స్థానిక ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ విద్యార్థినులు నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. కమలగారి సుహృత్తైన కల్పన (తొమ్మిదేండ్లు) నృత్యప్రదర్శన చేసింది.

ముగింపు సభకు జిల్లా కలెక్టర్ డాక్టర్ రామ్ కె. పేషా అధ్యక్షత వహించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి శ్రీ ఆర్. విజయవర్మ స్వాగతం చెప్పారు. నాటకాలు న్యాయమూర్తిగా వ్యవహరించిన శ్రీ సాపు వేదం జానకిరామశాస్త్రి నాటకాలను సమీక్షించారు.

కలెక్టర్ సతీమణి శ్రీమతి చందర్ పేషా బహుమతి ప్రదానం చేశారు. శ్రీ ఆర్. విజయవర్మ వందన సమర్పణ చేశారు.

"ప్రతిధ్వని"లో రంగనాథం పాత్రధారి శ్రీ విజయ బెంజమిన్ ఉత్తమ నటుడుగా ప్రథమ బహుమతి పొందారు. "భర్మరథం"లో శ్యామల పాత్రధారి శ్రీ వి. వి. ఎస్. ప్రసాదరావుకు శ్రీ పాత్రధారిగాను, సంగీతానికి ప్రథమ బహుమతులు లభించాయి. "శుభోదయం"లో కిట్టు పాత్రధారి శ్రీ కె. సత్యనారాయణకు న్యాయమూర్తులు ప్రత్యేక బహుమతి సిఫారసు చేశారు. కుమారి కల్పనకు ప్రత్యేక బహుమతి ఇచ్చారు. జిల్లా స్థాయిలో గెలుపొందినవారికి కూడా ఈ సందర్భంలో బహుమతి ప్రదానం జరిగింది.

జిల్లాస్థాయిలో స్థానిక పి. ఆర్. జి. పి. స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన "శుభోదయం" నాటకానికి ప్రథమ బహుమతి, "రత్నగర్భ" ప్రదర్శించిన స్థానిక బాలికల పాలిటెక్నిక్‌కు ద్వితీయ బహుమతి లభించాయి

శ్రీ కె. సత్యనారాయణకు ఉత్తమ నటుడుగా ప్రథమ బహుమతి, కుమారి ఏ. ఉమాదేవికి ఉత్తమ నటిగా ప్రథమ బహుమతి లభించాయి.

ఆ పోటీలకు శ్రీ గండికోట జోగినాథం, శ్రీ ఆర్. విజయవర్మ (జిల్లా పౌరసంబంధాల అధికారి) శ్రీమతి కె. సుబ్రహ్మణ్యేశ్వరి (జిల్లా విద్యాధికారిణి) న్యాయమూర్తులుగా వ్యవహరించారు.

హైదరాబాద్, ఫిబ్రవరి 18—హిందీ ప్రచార సభ (హైదరాబాద్)వారు నాగరిదోష్ మునుంచి హిందీ విద్వాన్ పరీక్ష నిర్వహించే పరీక్షలు ఈ నెల 21 వ తేదీ నుంచి మార్చి రెండవ తేదీ వరకు జరుగుతాయి.

అభ్యర్థులు హాల్ టిక్కెట్లను ఆయా కేంద్రాల నుంచి పొందవలసిందిగా రిజిస్ట్రార్ తెలియజేస్తున్నారు.

కంకిపాడులో కాంగ్రెసు పరాజయ కారణాలు

"కమ్యూనిస్టులు చెబుతున్నవి కానేకావు"

ఓటమికి కాంగ్రెసు వారిలోని కలహమే ప్రధానంగా

మూలపని ముగ్గురు స్థానిక ప్రముఖుల హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఫిబ్రవరి 18— కంకిపాడు ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందడానికి అరనపు భూమిశిస్తు విధింపువల్ల రైతాంగంలో వచ్చిన అసంతృప్తిగాని, బంజర్లను నిరుపేదలకు పంచడంలో ప్రభుత్వ విఫలమవడం వల్లగాని కానేకాదని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ టి.వి.యస్. చలపతిరావు నేడు వ్యాఖ్యానించారు.

కంకిపాడు ఉపఎన్నికలో కాంగ్రెసు ఓటమికి ఆయన రెండు ప్రధాన కారణాలను పేర్కొన్నారు.

కడచిన ఎన్నికల విషయ కమ్యూనిస్టులు స్వర్గీయ శ్రీ చెన్నుపాటి రామకోటయ్యగారి ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల వివాదం లేవనెత్తారని, ఇంతలోనే ఎన్నికల విషయ ఓటరు జాబితాలను తిరిగి రూపొందించు కార్యక్రమం వచ్చినదని, దానిని కమ్యూనిస్టులు వినియోగించుకొని నియోజకవర్గంలో వారికి బలమైన కేంద్రాలలో దాదాపు వెయ్యి మందిని కొత్తగా ఓటర్లుగా చేర్పించారని, కొన్ని సందర్భాలలో కాంగ్రెసు ఓటర్లను జాబితాలనుంచి తొలగించడానికి కూడా వారు వెనుకాడలేదని, స్థానికంగా పుట్టగా కాంగ్రెసు వాదులు ఈ విషయంలో అప్రమత్తతతో వ్యవహరించడంలో విఫలులయ్యారనీ కాంగ్రెసు అధికారి ఎన్నికలలో కమ్యూనిస్టులకు అధిక మెజారిటీ రావడం జరిగినదని అన్నారు.

కాంగ్రెసువాదుల సమైక్య కృషి లోపం

నియోజకవర్గంలో కాంగ్రెసువాదులంతా ఒకే కంఠంతో, ఒకే వేదికపైనుంచి కాంగ్రెసు ఎన్నికల ప్రచారాన్ని సాగించడంలో విఫలులయ్యారని, అనేక కేంద్రాలలో కాంగ్రెసు ఓట్లు పోలుగాని ఉనికాలు వున్నాయని ఆయన అన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసువాదులు కృషిలో పరస్పర సమన్వయం కూడా లోపించినదని ఆయన ఈ సందర్భంలో పేర్కొన్నారు.

అరనపు భూమిశిస్తు, బంజర్ల పంపకం ప్రధాన సమస్యలైన పక్షంలో వాయల్పాడు ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ తిమ్మారెడ్డి అఖండ విజయం సాధించడం ఎలా సంభవించినదని, వాయల్పాడు నియోజకవర్గంలో రైతులు, వ్యవసాయకూలీలు లేరా అని ఆయన ప్రశ్నించారు.

కంకిపాడు నియోజకవర్గంలో తన స్వీయ అనుభవాలను డాక్టర్ చలపతిరావు వివరిస్తూ, అనేక బహిరంగ సభలలో అరనపు భూమిశిస్తు విధించవలసిన పరిస్థితి గురించి వివరిస్తున్న సమయంలో ఒక్కరూ అరనపు భూమిశిస్తు విధింపును స్వష్టంగాగాని, అస్పష్టంగాగాని, ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాని ప్రతిఘాతం చేయాలని వెల్లడించలేదని, పైగా అరనపు భూమిశిస్తు విధింపు విషయంలోను, బంజరు భూముల పంపకం విషయంలోను ప్రభుత్వం విధానం వల్ల నముకతను వ్యక్తపరచడం జరిగినదని అన్నారు.

శ్రీ కాకాని వ్యాఖ్య

కంకిపాడు ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందడంపై శాసనసభ్యులు శ్రీ కాకాని వెంకటరత్నం వ్యాఖ్యానిస్తూ, కమ్యూనిస్టులు పేర్కొంటున్నట్టుగా వ్యతిరేక విధానాలపై ఉపఎన్నిక అసలు జరగలేదని, అ విధమైన ఎన్నికల వాతావరణం లేనేలేదని స్పష్టపరచారు.

కాంగ్రెసు ఓటమికి దోహదం చేసిన పరిస్థితిని గురించి ఆయన వివరిస్తూ, స్థానిక కాంగ్రెసువాదులలోని అనైక్యత, కాంగ్రెసు అభ్యర్థి నిర్ణయం వల్ల దుర్భరతరగని రైతాంగంలోని అసంతృప్తి, సమిత మున్నగు ఎన్నికల వ్యవహారాలలో తరచు అగ్రనాయకుల జోక్యం కలుగజేసుకొనడం వల్ల, కాంగ్రెసులోని వివిధ వర్గాలలో ఏర్పడిన వైమనస్యభావం అప్పటి పరిస్థితి వాతావరణం నుంచి స్థానిక కాంగ్రెసు నాయకులు ఉపఎన్నిక వచ్చిన విముక్తి కాకపోవడం వల్ల ఏర్పడిన పరిస్థితి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు.

ఈ సందర్భంలో ఆయన చెప్పిన పదిరోజుల క్రితం కంకిపాడు ఏ. సి. సి. నియోజకవర్గం ఎన్నికల విషయం ప్రస్తావించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజాపార్టీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ప్రకాశంప్రకాశరావు ఒక ప్రకటనచేస్తూ, కంకిపాడు ఉపఎన్నిక "అరనపు భూమిశిస్తు నిరసన సత్యాగ్రహానికి విజయం" అని పేర్కొన్నారు.

స్థానిక కాంగ్రెసువాది శ్రీ పద్మాల శ్రీరామమూర్తి ఒక ప్రకటన చేస్తూ, ఈ ఎన్నిక ఫలితం దృష్ట్యా జిల్లా కాంగ్రెసు నాయకులు జిల్లాకు చెందిన కాంగ్రెసు మంత్రులు ఆత్మపరిశోధన చేసుకొనాలని పేర్కొన్నారు.

శ్రీ జి.ఎస్. రాజుగారి ప్రకటన

విజయవాడ, ఫిబ్రవరి 18— కంకిపాడు ఉపఎన్నిక ఫలితంపై ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డి చేసిన ప్రకటనపై కెబినెట్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు ఈ క్రింది విధంగా తెలియ జేస్తున్నారు :

"ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ నీలం రాజశేఖరరెడ్డిగారు కంకిపాడు నియోజకవర్గం ఉపఎన్నిక ఫలితంపై వ్యాఖ్యానిస్తూ, ప్రభుత్వం విధించిన అరనపు భూమి శిస్తుకు వ్యతిరేకంగా నియోజక వర్గం ప్రజలు తీర్పు చెప్పారని అన్నట్టు వచ్చిన వార్త నాకు చాలా ఆశ్చర్యాన్ని కలిగించింది.

"కేవలం 1900 ఓట్ల మెజారిటీతో మాత్రమే కలిగిన విజయానికి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి ఈ విధంగా అవాస్తవికమైన అన్వయం చెబితే, అదేరోజున పోలింగ్ జరిగిన వాయల్పాడు నియోజక వర్గంలో మాజీమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు 21 వేల ఓట్ల మైచిలుకు మెజారిటీతో అఖండ విజయం సాధించడాన్ని గురించి ఆయన ఏమి సమాధానాన్ని చెప్పగలరు?

"అరనపు భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహానికి ప్రజాబలం లేకపోవడానికి దానిని గురించి ప్రజలు పట్టించుకొనకపోవడమే లేకపోవడానికి దానిలో పాల్గొంటున్న సత్యాగ్రహుల అల్పసంఖ్యే నిదర్శనం.

"కాగా కంకిపాడు నియోజకవర్గంలో కమ్యూనిస్టుల చేతుకు కాంగ్రెస్ వాదులలోని అంతరంగిక విధేయతారాహిత్యం అందరికీ తెలిసిందే.

"కాబట్టి ఈ ఎన్నిక ఫలితానికి అరనపు భూమిశిస్తుకు ముడిపెట్టడం వాస్తవాన్ని తారుమారు చేయడమే కాగలదు."

శ్రీ రాజశేఖరరెడ్డి వ్యాఖ్య

హైదరాబాద్, ఫిబ్రవరి 18—కంకిపాడు ఉపఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థి గెలుపొందడంపై రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖరరెడ్డి నిన్న ఇక్కడ వ్యాఖ్యానిస్తూ, అరనపు శిస్తు విధానానికి, భూమిలేని పేదవైనందుకు బంజరు భూములను పంచ నిరాకరిస్తున్నందుకు ప్రభుత్వంపట్ల ప్రజలు తమ నిరసన తెలిపినట్టు ఈ ఎన్నిక ఫలితం సూచిస్తున్నదని చెప్పారు.

కంకిపాడు నియోజకవర్గంలో గత రెండు సాధారణ ఎన్నికలలోను కాంగ్రెసు అభ్యర్థి గెలుపొందారని, కాని వారికి అప్పుడు వచ్చిన మెజారిటీ బహు స్వల్పమేనని అన్నారు.

కాని ఈసారి జరిగిన ఎన్నికలో కమ్యూనిస్టు అభ్యర్థికి 1867 ఓట్లు మెజారిటీ రావడమంటే ప్రస్తుతం రాష్ట్రంలో అరనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహం ద్వారా ప్రజలు తెలిపిన నిరసన ఈ ఎన్నికవల్ల స్పష్టమవుతున్నదని శ్రీ రాజశేఖరరెడ్డి చెప్పారు.

ప్రస్తుతం ప్రజాభిప్రాయాన్ని తెలుసుకొనడానికి కంకిపాడు నియోజకవర్గాన్ని ప్రమాణంగా తీసుకొనవచ్చునని ఆయన పేర్కొన్నారు.

లోకల్ ఫండ్ ఆసుపత్రుల నిర్వహణ బాధ్యత

బుచ్చిరెడ్డిపాలెం సభలో డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఫిబ్రవరి 18—డాక్టర్ల కొరత దృష్ట్యా తాలూకా కేంద్రాలలో మినహా ఇతర చోట్ల గల లోకల్ ఫండ్ ఆసుపత్రులను రద్దుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగాలేదని ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డాక్టర్ ఎం. చెన్నారెడ్డి 15 వ తేదీన బుచ్చిరెడ్డిపాలెం సభలో ప్రసంగిస్తూ వివరించారు. రాష్ట్రంలోని ఎనిమిది వైద్యకళాశాలలలోను 11 పంపకం మంది విద్యార్థులను చేర్చుకొంటు నప్పటికీ ఆసుపత్రులలోను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోను ఇంకా డాక్టర్ల కొరత వున్నదని మంత్రి పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో మరొకొన్ని వైద్య కళాశాలలు నెలకొల్పాలా అనే సమస్య ఉత్పన్నమవుతున్నదని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు. అయితే ఇంకా వైద్య కళాశాలలు నెలకొల్పడానికి ఆయన సుముఖంగా లేదు. వైద్య శాస్త్రంలో ప్రత్యేక పరిశోధనకు అధికతర ప్రాముఖ్యమివ్వాలని ఆయన చెప్పారు.

బుచ్చిరెడ్డిపాలెం పంచాయతీ సమితి వారు మంత్రిని సన్మానించారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎన్. చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. అంతకు ముందు సమితి అధ్యక్షులు శ్రీ పొట్ల లక్ష్మీ నరసారెడ్డి మంత్రికి సమర్పించిన సన్మాన పత్రంలో స్థానిక లోకల్ ఫండ్ ఆసుపత్రిని ప్రభుత్వం తీసుకోవాలని అభ్యర్థించారు.

బిందుమూరులో సభ

ప్రణాళికా శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి అదే రోజున ఇక్కడకు 45 మైళ్ళ లోని బిందుమూరులో ప్రసంగిస్తూ ప్రభుత్వం సమితి పరిపాలనలో పక్షపాతం పై ఫిర్యాదు సహించదని పేర్కొన్నారు. శ్రీ ఆనం సంజీవరెడ్డి ఆ సభకు అధ్యక్షత వహించారు. శాసన సభ్యులు శ్రీ కె. రామయ్య చౌదరి వందన సమర్పణ చేశారు.

సత్తెనపల్లిలో స్పెషల్ బస్‌స్టాండు

సత్తెనపల్లి, ఫిబ్రవరి 18 — శివరాత్రి సందర్భంలో కోటప్పకొండ తిరునాళ్ళకు పోవు యాత్రికుల ప్రమాణ సౌకర్యార్థం సత్తెనపల్లిలో గుంటూరు జిల్లా డివిజనల్ కంట్రోలర్ "స్పెషల్ బస్‌స్టాండు"ను ఉరి వెలుపల ఫ్యాక్టరీవద్ద నెలకొల్పారు.

ఇక్కడ బుకింగ్ ఆఫీసువద్ద క్యూ పద్ధతి పెట్టి ప్రయాణీకులకు ఎలాంటి బాధ కలుగకుండా ప్ర